సంచలన వార్తా పత్రిక

లీడర్

SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow

www.leaderepaper.com

www.facebook.com /leaderramanamurthy/

గురువారం • 1 మార్చి 2018 । సంపుటి : 20 సంచిక : 213 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

50 కోట్లు దాటిన రుణాలపై నిఘా





15 రోజుల్లో జాబితా సిద్ధం చేయాలి

వీడనున్న ఎగవేతదారుల గుట్టు

బ్యాంకు అధికారులు గుండెల్లో రైళ్ళు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒక్కొక్కటిగా కుంభకోణాలు బయటపడుతుండడంతో ప్రభుత్వం బ్యాంకులను ప్రక్షాళన చేసే కార్యక్రమం మొదలుపెట్టింది. ఏ కుంభకోణం వెలుగుచూసినా వేలకోట్ల రూపాయల మోసం బయటపడుతోంది. దీంతో ప్రభుత్వ రంగ బ్యాంకుల పరిస్థితి అయోమయంగా మారుతోంది. వేల కోట్ల రూపాయలు అప్పులుగా తీసుకొని, ఏళ్ళ తరబడి అనుభవిస్తున్న బడాబాబులు బ్యాంకుకు రుణం తీర్చాలనే ఆలోచనే లేకుండా దార్జగా బతికేస్తున్నారు. బ్యాం కులు మాత్రం ఇచ్చిన అప్పులు రాబట్టు కోలేక నానా అవస్తలు పడుతున్నాయి. ఇటీవల బయటపడుతున్న కుంభకోణాల నేపధ్యంలో భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ దేశంలోని అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులకు రుణాలకు సంబంధించి ఆదేశాలు జారీచేసింది. దీని ప్రకారం ప్రతి బ్యాంకు రూ 50 కోట్లకు మించి అప్పు తీసుకున్న వారి మొత్తం వివరాలను అందజేయాల్సి ఉంటుంది. అప్పు ఎన్నాళ్ళ నుంచి కొనసాగుతోంది, ఏ హామీ ప్రకారం రుణం తీసుకున్నారు, ఇంతవరకు తిరిగి తీర్చకపోవడానికి కారణాలు, మొండి బకాయిల విష యంలో బ్యాంకులు తీసుకున్న చర్యలు, న్యాయపరమైన ప్రయత్నాలు, మొదలైన వాటితో కూడిన వివరాలను బ్యాంకులు ప్రభుత్వ ఆర్థిక శాఖకు సమర్పించవలసి ఉంటుంది. దీంతో పాటుగా ఒక ప్యానెల్‌ను ఏర్పాటు చేసి, అందజేసిన మొత్తం రుణాల వ్యవహారాలను ప్యానెల్ ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలి. బకాయిల వసూళ్ళలో తలెత్తిన సమస్యలను మిగతా 3లో ▶

వామపక్షాల సంఘీభావం



ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధనకు వామపక్షాలు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద బుధవారం ఆందోళన నిర్వహించాయి. ఈ సందర్భంగా సంఘీభావం తెలియజేస్తున్న రాష్ట్ర నేతలు.

ప్రత్యేక హోదాకై ఆంధ్రా అగ్నిగుండం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లాలూచీతోనే ఆంధ్రాకు అన్యాయం

- మార్చి 1 గుంటూరులో రాష్ట్రవ్యాప్త సదస్సు
- మార్చి6 నుండి డిల్లీలో ధర్నాలు
- వామపక్ష నేతలు రాఘవులు, రామకృష్ణ హెచ్చరిక

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్ : రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వేజోన్, విభజన చట్టంలో అంశాలపై వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోపు స్పష్టత ఇవ్వకపోతే వామపక్షాల పోరాటం మరింత ఉధృతం అవుతుందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బి.వి. రాఘవులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. విశాఖ రైల్వేజోన్, ప్రత్యేక హోదా, విభజన చట్టంలో అంశాలు, ఎన్నికల వాగ్దానాల సాధనకై వామపక్షాల ఆధ్వర్యంలో జీవిఎంసీ గాంధీ విగ్రహం మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా హాజరైన బి.వి. రాఘవులు మాట్లాడుతూ కేంద్రం చివరి బడ్జెట్ తర్వాత నుండి ప్రత్యేక హోదాపై రాష్ట్రంలో విస్తృతమైన ఉద్యమం నడుస్తోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలపై వామపక్షాలు చేపట్టిన ఉద్యమాలకు మిగిలిన పార్టీలు మద్దతు ఇస్తున్నాయన్నారు. చివరికి అధికార పార్టీ టీడీపీ కూడా ప్రజల అభీష్టం మేరకు ప్రత్యేక హోదా నినాదం చేయడం తప్పలేదన్నారు. ప్రత్యేక హోదాపై చంద్రబాబు పూటకో మాట మారుస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా నాటకాలు ఆడుతూ ప్రజలను గందరగోళం పట్టిస్తున్నారన్నారు. సమస్యను మిగతా 3లో ▶

టెన్షన్.. టెన్షన్..

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

రేపటి నుంచి ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వన్ మినిట్ టెన్షన్.. బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థుల్లో ఆందోళన కనిపించింది. పరీక్షా కేంద్రాలకు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు రావడంతో అక్కడక్కడా ట్రాఫిక్ జాం ఏర్పడింది. అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు ట్రాఫిక్ ఇబ్బందులు మాత్రం తప్ప లేదు. తొలిరోజు ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. ఇంటర్ పరీక్షల నేపథ్యంలో ఉదయం ఎనిమది గంటలకే తల్లిదండ్రులు తమ పిల్లలతో వివిధ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు బయలుదేరారు. ఒకే సమయంలో పెద్దెత్తున రోడ్డుపైకి మిగతా 3లో ▶

మూతల సిఐ మరో మోత


డీసీ పేరు చెప్పి భారీ కలెక్షన్ ● సొమ్ముతో చెక్కేసిన సస్పెండెడ్ సీఐ

యలమంచిలి ఎక్సైజ్ సర్కిల్‌లో కలకలం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కలెక్షన్ కింగ్‌గా పేరు సంపాదించుకున్న యలమంచిలి ఎక్సైజ్ సీఐ జయరామ్ రెడ్డి సస్పెండ్ అయినా తన 'బ్రాండ్'ను పోగొట్టుకోలేదు. వైన్‌షాపుల నుంచి మామూళ్ళు వసూలు చేయడంలో టాప్ ర్యాంక్‌లో వున్న జయరామ్‌రెడ్డి బుధవారం పదవీ విరమణ చేస్తున్న ఎక్సైజ్ డీసీ సి.హెచ్.గోపాలకృష్ణ పేరు చెప్పి లక్షలకు లక్షల రూపాయలు వసూలు చేసేశాడు. యలమంచిలి సర్కిల్‌లో దాదాపు 43 వైన్ షాపులున్నాయి. ఇందులో దాదాపు 15 షాపులు మూతలు మార్చి మద్యం అమ్మే షాపులే. ఈ అక్రమ వ్యాపారుల గుట్టుమట్లు అన్నీ జయరామ్‌రెడ్డి గుప్పెట్లో వున్నాయి. అందువల్లే సీఐగా పదవిలో వున్న సమయంలో రెగ్యులర్ మామూళ్ళు కాకుండా షాపునకు నెలకు 25 వేల రూపాయలు వసూలు చేసేవాడు. అయితే బండారం బయటపడడంతో ఉద్యోగం నుంచి సస్పెండ్ అయిపోయాడు. ఈ సీఐ స్థానంలో కొత్త సీఐగా మిగతా 3లో ▶

కంచి పీఠాధిపతికి జయేంద్ర సరస్వతి శివైక్యం



కాంచీపురం : కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి(82) పరమపదించారు. కొంతకాలంగా ఆయన శ్వాస సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. కంచి మఠంలోనే ఉన్న జయేంద్ర సరస్వతి వద్దకు తమిళనాడు గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్ మంగళవారం వచ్చి ఆయన ఆశీర్వాదం తీసుకుని వెళ్లారు. రాత్రి జయేంద్ర సరస్వతికి ఒక్కసారిగా శ్వాస సమస్యలు తలెత్తడంతో శిష్యులు కంచి మఠానికి చెందిన ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు మెరుగైన చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో మిగతా 2లో ▶

వెంగమాంబ స్టోన్ క్రషర్స్‌పై విజిలెన్స్ అధికారులు దాడి



తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: మండలంలోని వెంకుపాలెం గ్రామంలో ఉన్న వెంగమాంబ స్టోన్ క్రషర్‌ని విజిలెన్స్ ఏడీ శ్యామ్యుల్ రాజ్, తన సిబ్బంది బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ క్రషర్ యాజమాన్యం అక్రమాలకు అడ్డూ అపూలేకుండా పోతుందని సమాచారంతో ఈ తనిఖీలు నిర్వహించారు. సర్వే నంబర్లు మిగతా 3లో ▶

హైదరాబాద్‌లో విశాఖ వైద్యురాలు ఆత్మహత్య



విషపు ఇంజక్షన్ ఎక్కించుకొని...

హైదరాబాద్: అనుమానస్పదస్థితిలో ఓ వైద్యురాలు విషపు ఇంజక్షన్ తీసుకుని ప్రా ణాలు తీసుకున్న ఘటన ఆలస్యంగా వెలు గుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. విశాఖపట్టణానికి చెందిన ఎం.నూకరాజు కుమార్తె డాక్టర్ ఎంవీవీ లక్ష్మి (42) కొన్నేళ్ల క్రితం నగరానికి వచ్చి సైనిక్‌పురిలోని హస్తినాపురిలో ఓ ఫ్లాట్‌లో ఒంటరిగా ఉంటున్నారు. సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా, సివిల్ సర్జన్‌గా చేస్తున్న లక్ష్మి నెల రోజుల క్రితం పదోన్నతిపై సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. అవివాహిత అయిన లక్ష్మి రెండు రోజులుగా విధులకు హాజరు కావడం లేదు. అపార్ట్‌మెంట్‌లోనూ మిగతా 2లో ▶

జగమేమాయ!



మనం రిటైర్ అయ్యే వరకూ కూడా ఈ కుంభకోణాలు బ్యాంక్‌ని, మనల్ని వదలవేమో!

అతిలోక సుందరికి అశ్రునివాళి



తరలివచ్చిన తారాలోకం

పోటెత్తిన అభిమానులు

ముంబయి: అనంతలోకాలకి వెళ్లిన అతిలోకసుందరి చివరి చూపు కోసం అభిమానులు, సెలబ్రిటీలు భారీగా తరలి వచ్చారు. అభిమాన తారను చూసేందుకు శ్రీదేవి నివాసానికి చేరుకున్నారు. కడసారి చూసేందుకు మిగతా 2లో ▶

భూమికి చేరిన వ్యోమగాములు



కజకిస్థాన్ : అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లో పనిచేసిన ముగ్గరు వ్యోమగాములు తిరిగి భూమిపైకి సురక్షితంగా చేరుకున్నారు. అమెరికాకు చెందిన ఇద్దరు, రష్యాకు చెందిన ఓ వ్యోమగామి బుధవారం ఉదయం మిగతా 3లో ▶

సంచలన వార్తాపత్రిక

లీడర్ క్లాసిఫైడ్స్

విశాఖపట్నం | గురువారం 1-3-2018

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

Minimum 1 week రోజుకి రూ.40/- మాత్రమే **Size : 1x3**

CONTACT : 92466 21490 / 92982 05388

5% GST EXTRA

కంచి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి శివైక్యం

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం ఉదయం 9 గంటల సమయంలో ఆస్పత్రిలోనే ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన పార్థివదేహాన్ని కంచి కామకోటి పీఠానికి తరలించారు. జయేంద్ర సరస్వతి 1935 జూలై 18న తమిళనాడులోని తంజావూరు జిల్లా ఇర్భుని గ్రామంలో జన్మించారు. ఆయన అసలు పేరు సుబ్రహ్మణ్య అయ్యర్. 1954 మార్చి 24న ఆయన జయేంద్ర సరస్వతిగా మారారు.

సంతాపాల వెల్లువ.. 'జయేంద్ర సరస్వతి గొప్ప ఆలోచనలు, ఉన్నతమైన సేవతో లక్షలాది భక్తుల హృదయాల్లో జీవించారు. అసంఖ్యాక సమాజ సేవా కార్యక్రమాల్లో ఆయన ముందుండేవారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను.' అని ట్విటర్ ద్వారా మోదీ తన సంతాప సందేశాన్ని పోస్ట్ చేశారు. కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ జయేంద్ర సరస్వతి నిర్యాణం పట్ల ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేసీఆర్ సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. జయేంద్ర సరస్వతి నిర్యాణం ఆయన భక్తులకు తీరని లోటు అని పేర్కొన్నారు. కంచిపీఠం అభివృద్ధి కోసం జయేంద్ర సరస్వతి చేసిన సేవలను సీఎం కొనియాడారు. కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి శివైక్యం చెందడంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదిశంకరుల వారసునిగా దాదాపు రెండున్నర దశాబ్దాలు జయేంద్ర సరస్వతి స్వామి కంచి పీఠానికి అందించిన సేవలు ఎప్పటికి గుర్తుండిపోతాయని వైఎస్ జగన్ తన సందేశంలో పేర్కొన్నారు. కంచి కామకోటి పీఠాధిపతులు జయేంద్ర సరస్వతి మహాస్వామి వారు పరమపదించడం భారత జాతికి తీరని లోటు అని శ్రీ విశాఖ శారదా పీఠాధిపతులు పేర్కొన్నారు.



2016లో కార్తీకమాసంలో శంకరమఠంలోని వేద పాఠశాలయంలో కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి

అతిలోక సుందరికి అశృనివాళి



(మొదటి పేజీ తరువాయి)

అభిమానులు పోటెత్తారు. కిలోమీటర్ల మేర అభిమానులు బారులు తీరడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గత శనివారం రాత్రి ప్రమాదవశాత్తు బాత్‌టబ్‌లో పడి మరణించిన శ్రీదేవి భౌతికకాయం మూడురోజుల తరువాత మంగళవారం ముంబై నగరానికి చేరుకుంది. ఎన్నో అనుమానాలు, అపోహల తరువాత దుబాయ్ ప్రాసిక్యూషన్ శ్రీదేవిది ప్రమాదవశాత్తు సంభవించిన మరణమేనని తెల్చింది. దుబాయ్ నుంచి ప్రత్యేక విమానంలో ముంబైకి చేరుకున్న శ్రీదేవి భౌతికకాయాన్ని ఆమె స్వగృహానికి తీసుకెళ్లారు. బుధవారం ఉదయం అభిమానుల సందర్శనార్థం ఆమె ఇంటికి సమీపంలోని సెలబ్రేషన్ స్పోర్ట్స్ క్లబ్‌లో ఉంచారు. మధ్యాహ్నం వరకు అభిమానులను అనుమతించారు. శ్రీదేవిని కడసారి చూసేందుకు అభిమానులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. బాలీవుడ్ తో పాటు టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ సినీ ప్రముఖులు కూడా ముంబై చేరుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత శ్రీదేవి అంతిమ యాత్ర ప్రారంభమయ్యాయి. విలేపార్లే హిందూ స్మశానవాటికలో శ్రీదేవి అంత్యక్రియలు నిర్వహించారు. చిరంజీవి, ఐశ్వర్యారాయ్, అనిల్ కపూర్, సంజీవ్ కపూర్, సోనమ్ కపూర్, ఊర్వశి రౌతెలా, ఆదిత్య ఠాక్రే, సల్మాన్ ఖాన్, అర్బాజ్ ఖాన్, ఫరా ఖాన్, అను కపూర్, హేమమాలిని, ఇషా డియోల్, హర్షవర్ధన్ కపూర్, సారా అలీ ఖాన్, అర్జున్ కపూర్, అక్షయ్ ఖన్నా, రితేశ్ దేశ్‌ముఖ్, సుస్మితాసేన్ తదితరులు శ్రీదేవికి నివాళులు అర్పించారు. శ్రీదేవి భౌతికకాయాన్ని సందర్శించేందుకు కపూర్ కుటుంబం మీడియా ప్రతినిధులకు అనుమతి ఇచ్చింది. అయితే లోపలికి వచ్చేటప్పుడు కెమెరాలు, వాయిస్ రికార్డర్లు లాంటి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదని ఆంక్షలు విధించింది. ఎవ్వరూ శ్రీదేవి భౌతికకాయం ఫొటోలను తీయకూడదని కోరారు.









హైదరాబాద్‌లో విశాఖ వైద్యురాలు ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

ఆమె కనిపించకపోవడంతో ఊరెళ్లి ఉంటారని అందరూ భావించారు. అయితే, మంగళవారం ఆమె ఫ్లాట్ నుంచి దుర్వాసన వస్తుండడంతో అనుమానం వచ్చిన పక్క ఫ్లాట్ వారు వాచ్‌మెన్‌కు సమాచారం అందించారు. ఇంటి తలుపులు తెరిచేందుకు ప్రయత్నించగా లోపల తాళం వేసినట్లు గుర్తించారు. దీంతో అపార్ట్‌మెంట్ అధ్యక్షుడు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తలుపులు బద్దలుగొట్టి చూడగా లక్ష్మి మృతదేహం కనిపించింది. ఆ పక్కనే 2 ఇంజక్షన్ సీసాలు, సిరంజులు ఉండడంతో ఆమె వాటిని తీసుకుని ఆత్మహత్య చేసుకుని ఉంటారని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. విశాఖపట్టణంలో ఉంటున్న లక్ష్మి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఆధారాలను బట్టి ఆమె స్వయంగా విషాన్ని ఎక్కించుకొని ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చునని భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ దర్యాప్తు చేస్తున్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ

మార్చి ఒకటిన ఏపీజీడీఏ కార్యవర్గ సమావేశం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ (ఏపీజీడీఏ) కార్యవర్గ సమావేశం మార్చి ఒకటిన విజయవాడలో జరగనున్నట్టు ఏపీజీడీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పిడకాల శ్యామ్‌సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ వైద్యుల సమస్యలను పరిష్కరించడం లేదని, వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విధాన పరిషత్, వైద్య విద్యాశాఖ విభాగాల్లో ఏళ్లతరబడి వైద్యులకు జరుగు తున్న అన్యాయాలను నిలదీసేందుకు సమయత్తం కావాలన్నారు. అందుకే ఈ సమావేశం నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా భవిషత్ కార్యచరణను ప్రకటిస్తామన్నారు.



ర్యాలీ చేస్తున్న ఆందోళనకారులను అరెస్టు చేస్తున్న పోలీసులు

కరెంటోళ్ల సమర భేరీకి సంకెళ్లు

❍ నాయకులు, కార్మికులు అరెస్టు ❍ విడుదలకు వామపక్షాల డిమాండ్

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: విద్యుత్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం దరి చేపడుతున్న రిలే నిరహార దీక్ష నుండి ఈపీడీసీఎల్ కార్యలయం వరకు ర్యాలీగా వెళ్ళి కార్యాలయాన్ని ముట్ట డికి చేసిన ప్రయత్నాన్ని పోలీసులు భగ్నం చేశారు. ఉద యాన్నే ఎఐటీయూసీ, సీఐటీయూ నాయకులు పడాల రమణ, ఆర్కేఎస్వీ కుమార్‌తో పాటు పలువురిని అరెస్టు చేసి త్రిటౌన్, ఫోర్త్‌టౌన్‌లకు తరలించారు. అనంతరం కార్మికులను దఫదఫాలుగా శిబిరం నుండి ఈపీడీసీఎల్ కార్యలయం వరకు పోలీసులు తరలించారు. ఎక్కడికక్కడ కార్మికులును నిర్బంధించి పోలీసు వాహనాలలో స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు అణిచివేత ధోరణి నశించాలని నినాదాలు చేశారు. రాష్ట్రంలో 30వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్‌లను నెరవే ర్చాలని కోరారు. గత 10 రోజులుగా రిలేనిరహార దీక్షలు చేస్తున్న కనీసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పోలీసులుతో పోరాటాన్ని అడ్డగించి అణిచివేయా లను కోవడం సరికాదన్నారు. సంస్థ నుండి నేరుగా జీతాలు చెల్లించి పనిభద్రత కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణిస్తే 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని అన్నారు. పీస్ రేటు విధానం రద్దు చేయా లని డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా, విభజన చట్టంలో హామీలపై జీవీఎంసీ గాంధీపార్కులో వామపక్షాలు చేస్తున్న ధర్నాలో భాగంగా విద్యుత్ కార్మికుల గురించి వామపక్ష నేత గంగారావు మాట్లాడుతూ అన్యాయంగా అరెస్టు చేసిన విద్యుత్ కార్మిక నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు వామపక్షాలు, వివిధ రాజకీయ పక్షాలు అండగా నిలుస్తూ, పోరాటాలకు మద్దతుగా వుంటాయని తెలియజేశారు.

చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు దాక్షాయని



కార్యక్రమాల గురించి వివరిస్తున్న దాక్షాయని

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: మహిళల రక్షణ కోసం చట్టాల్లో మార్పులు చేసినప్పటికీ, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణితో వున్నా యని చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె దాక్షాయని తెలిపారు. బుధ వారం నగర సిఐటియూ కార్యాయలంలో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాల శాతం రోజురోజుకూ పెరుగుతూ వున్నా ప్రభుత్వాలుకాని, పోలీసు అధికారులు గాని పట్టించుకోవడంలేదన్నారు. పనిచేసే చోట స్త్రీలకు రక్షణ కల్పించేవిదంగా చట్టాలను పటిష్ఠం చేయాలన్నారు. బ్రాం డిక్స్ కంపెనీలో మహిళ అత్యాచా రానికి గురైతే ఇప్పటివరకూ పూర్తిస్థాయిలో ముద్దాయిలందర్నీ అరెస్టు చేయకపోవడమేంటని ఆవేదన వ్యక్తంచేశారు. రాంగోపాల్‌వర్మ మహిళలను మీడియా సాక్షిగా కించపరిస్తే కేవలం కేసు రిజిస్టర్ చేసి వదిలే యడం దారుణమన్నారు. మహిళా దినోత్సవం రోజు మార్చి 8వతేదీన విశాఖలో సభ నిర్వహిస్తానని మహిళ లకే సవాల్ విసిరిన ఆర్‌జీవీ కి ఎలా అనుమతులిస్తారో చూస్తామన్నారు. పోలీసులు తక్షణమే స్పందించి ఆర్‌జీవీ ని అరెస్ట్ చెయ్యకపోతే మహిళలే మూకుమ్మడిగా ఏకమై అరెస్టుచేస్తామని తెలిపారు. బ్రాండిక్స్‌లో పనిచేస్తున్న మహిళలు నివసించే పల్లెలకు వెళ్ళి నేరుగా కలిసామని, వారికి పనిచేసే చోట చేతులతో తాకడం, సెక్సువల్ ఎరాస్‌మెంట్, పనివత్తిడి, జీతాలుతక్కువ వీళ్ళకున్న భూములను కంపెనీలకు ఇచ్చేసి ఏమిచేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో బానిసల్లా జీవిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. విదేశీ కంపెనీల ప్రతినిదులు టెక్స్‌టైల్స్, కార్మిక మంత్రులను మేనేజ్‌చేసి రూ.18వేలు ఇవ్వాల్సిన జీతాల్ని అయిదువేల రూపాయిలుకు కదించేస్తున్నారని జిల్లాకలక్టర్ వంటి అధికారులు కలుగచేసుకుంటే వారిని ట్రాన్స్‌ఫర్ చేయించడం వంటి పనులు చేస్తున్నారన్నారు. బ్రాండిక్స్‌లో అత్యదారానికి గురైన మహిళకు న్యాయంచేసేంతవరకూ ప్రభుత్వంపై పోరాడతామన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకులు డి.రమాదేవి, ఆర్ఎన్ రమాదేవి, ఎస్.అరుణ, పి.మణి, ఎం.కామేశ్వరీ తదితరలు పాల్గొన్నారు.

విజిలెన్స్ అధికారులు దాడి

(మొదటి పేజీ తరువాయి)

మార్చుకొని వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నా రని, భారీ విద్యు త్ కుంభ కోనం జరుగు తుందని, 591 సర్వేను సంబరు మీద వి ద్యుత్‌ను అక్రమంగా వాడు తున్నారని తమ తనిఖీల్లో తెలిందన్నారు. క్రషర్ వద్ద రికార్డులను పరిశీలించి దీనిపై చర్యలు తీసుకుం టామని ఆయన తెలిపారు. రెవెన్యూ సిబ్బంది పర్యవే క్షణలో సర్వే నంబర్లను పరిశీలిస్తున్నారు.

టెన్షన్.. టెన్షన్..

(మొదటి పేజీ తరువాయి)

వాహనాలు రావడంతో ట్రాఫిక్ నిలిచిపో యింది. బుధవారం నుంచి ప్రారంభమైన పరీక్షల్లో భాగంగా తొలిరోజు ప్రథమ సం వత్సరం పరీక్షజరగనుంది. జిల్లా వ్యాప్తం గా 53,126 మంది ఫస్టియర్ విద్యార్థు లు పరీక్షలను ఎదుర్కొన్నారు. వీరి కోసం 103 కేంద్రాలు ఏర్పాటు చేశారు.

144 సెక్షన్.. పరీక్షా కేంద్రాల వద్ద తక్షణ వైద్యసేవల్ని అందించేందుకు మెడికల్ సెంటర్లను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున జిరాక్స్ సెంటర్లను అనుమతించేది లేదు. పరీక్ష ప్రారంభం నుంచి ముగిసే వరకు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖకు ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉంటే.. గురువారం ఉదయం 9 గంటలకు ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభమ వుతాయి. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 53,741 మంది హాజరుకా నున్నారు. అభ్యర్థులు నిర్దేశిత సమయంలోగా పరీక్ష కేంద్రానికి చేరుకో వాలని, ఆలస్యంగా వచ్చిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు మరోసారి స్పష్టం చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం ఈ ఏడాది సెంటర్ లోకేటర్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. మొదట ఏడాది పరీక్షలు మార్చి 17 వరకు, రెండో సంవత్సరం పరీక్షలు మార్చి 1 నుంచి 19 వరకు జరగనున్నాయి.

ప్రత్యేక హోదాకై ఆంధ్రా అగ్నిగుండం

(మొదటి పేజీ తరువాయి)

మూలకు పెట్టే విధంగా కనిపిస్తోందని, నిన్న వరకు ప్రజాఅందోళన చూసి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక హోదా కావాలని చెప్పి కేంద్రం పెద్దలు కలవగానే ప్లేటు ఫిరాయించి మాటమారుస్తున్నాడన్నారు. ప్లేట్ ఫిరాయిస్తే అధికారం కూడా ఫిరాయించే విధంగా ప్రజల బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రయోజనాలపై ఏ మాత్రమైన చిత్తశుద్ధి వుంటే చంద్రబాబు పూర్తిస్థాయిలో ఆందోళనకు దిగాలని అన్నారు. ప్రత్యేక హోదా సాధించకపోతే ఆంధ్రప్రదేశ్ అగ్నిగోళంలా మండుతుందని హెచ్చరించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడుతూ ప్రత్యేక హోదా, విశాఖ రైల్వేజోన్, విభజన చట్టంలో అంశాలు తదితర రాష్ట్ర ప్రయోజనాలపై గుంటూరులో మార్చి 1వ తేదీన రాష్ట్రవ్యాప్త సదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పార్లమెంట్ సమావేశాలు జరిగే సందర్భంలో ఢిల్లీ వెళ్ళనున్నామని, మార్చి 6 నుండి ఢిల్లీ నగరంలో భారీ ఎత్తున్న ధర్నా చేపట్టనున్నామన్నారు. పార్లమెంట్ నిరసనకు అధిక సంఖ్యలో జనం తరలి వస్తున్నారని అన్నారు. నరేంద్ర మోడీ ఇప్పటికైనా దిగి రావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి పదేపదే మాటమార్చకుండా ఒకే గొంతుగా నరేంద్రమోడీ ప్రభుత్వంపై దండెత్తాలని డిమాండ్ చేశారు. అఖిలపక్షం ఏర్పాటు చేసి, రాష్ట్రానికి న్యాయం జరిగే విధంగా పోరాడాలని పిలుపునిచ్చారు. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రానికి న్యాయం జరగకపోతే ఆంధ్రప్రదేశ్ అగ్ని గుండంమవుతుందని రామకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సిహెచ్ నర్సింగరావు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యానారాయణ మూర్తి(నాని), సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంటకరమణ, వామపక్షనేతలు ఎం. కొండయ్య గంగారావు, మరుపల్లి పైడిరాజు, కె. లోకనాథం, జేవీ ప్రభాకర్, బొట్టా ఈశ్వరమ్మ, విమల, తదితరులు పాల్గొన్నారు.

మూతల సిఐ మరో మోత

(మొదటి పేజీ తరువాయి)

పల్లవి అనే అధికారిణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె యలమంచిలిలో వుండగానే మోటార్ బండి వేసుకొని తనే స్వయంగా వైన్ షాపులన్నిటికీ తిరిగి, షాపునకు 12 వేల నుంచి 15 వేల రూపాయలు వసూలు చేసినట్టు ఆరోపణలు గుప్పుమన్నాయి. నడుస్తున్న నెల మామూళ్ళతోపాటు తమ డీసీ రిటైర్ అవుతున్నారని, అందుకోసం భారీ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని, తప్పనిసరిగా షాపునకు 15 వేలు రూపాయలు ఇవ్వాలని జయరామ్ రెడ్డి వైన్‌షాపు యజమానులను డిమాండ్ చేశాడు. ఇంకేముంది ఎలాగూ పోతున్నాడు ఇక ఈ అవినీతి అధికారి పీడ విరగడయిపోతుందని అందరూ ఇచ్చేశారు. అయితే అంతా అనుకున్నట్లు బుధవారం జరిగే డీసీ గోపాలకృష్ణ వీడ్కోలు సభకు వెళ్ళకుండా, మొత్తం సొమ్ము సంచిలో వేసుకొని మంగళవారం సాయంత్రమే సదరు సస్పెండెడ్ సిఐ జయరామరెడ్డి ట్రైన్ ఎక్కేసి చక్కగా చెక్కేశాడు. ఇంత జరిగినా మరి ఎక్సైజ్ ఉన్నతాధికారులు నిద్రపోతున్నారో ఏమో?

ప్రత్యేక హోదా సాధించే వరకు పోరాడుతాం

వైసీపీ నేత వంశీకృష్ణ యాదవ్



పాదయాత్ర చేస్తున్న వైసీపీ నేతలు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర వంద రోజులు పూర్తి చేసుకొన్న సంధర్భంగా బుధవారం తూర్పు నియోజకవర్గం లో మహిళా విభాగం వార్డు అధ్యక్షులు సారధ్యంలో కరక చెట్టు పోలమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. 100 కొబ్బరి కాయలు కొట్టి జగన్ ఆరోగ్యంగా వుండాలని అమ్మ వారికి వేడుకొన్నారు. అనంతరం పెద్దవాల్తేరు జంక్షన్ వద్ద రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు పాదయాత్రగా వెళ్ళారు. అక్కడ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైసీపీ తూర్పు సమన్వయ కర్త వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు, హోదా కోసం కడదాకా పోరాడుతాం అని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం, బీజేపీ లు హోదా విషయంలో నాటకాలు ఆడుతున్నాయని, ప్రజలు ఆ రెండు పార్టీ లకు తగిన బుద్ధి చెప్పే తరుణం ఆసన్నమైందని అన్నారు. కార్యక్రమంలో కొయ్య ప్రసాదరెడ్డి, గరికిన గౌరి, మొల్లిఅప్పారావు, వార్డు మహిళ అధ్యక్షరాలు శిరిషా, షకీన, వరలక్ష్మి, కృపాజ్యోతి, రమాదేవి, జ్యోషుల, వెంకటలక్ష్మి, నైటమ్మ, బొట్టా స్వర్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయంలో దివ్యాంగులకు పార్కింగ్ ట్రాక్

ప్రారంభించిన ఎంపీ హరిబాబు



ట్రాక్ నడుస్తున్న ఎంపీ హరిబాబు

ఎన్ఏడీ న్యూస్‌లీడర్-విశాఖ విమానాశ్రయములో దివ్యాంగులకు పార్కింగ్ సముదాయాన్ని ప్రారంభించిన ఎంపీ కంభంపాటి హరి బాబు బుధవారం ప్రారంభించారు విశాఖ విమానాశ్రయంలో మూడు ప్రాంతాల్లో ఈ పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేసి దివ్యాంగులకు ద్విచక్రవాహనాలు కార్లకు పార్కింగ్ చేసే విధంగా సదుపాయాన్ని ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ పార్లమెంట్ సభ్యుడు కంభంపాటి హరిబాబు హాజరైన ఆయన ముందుగా దివ్యాంగులను నేరుగా ఆయన తీసుకువచ్చి పార్కింగ్ స్థలాన్ని ద్వారా నేరుగా విశాఖ విమానాశ్రయంలోకి ఏ విధంగా వెళ్లాలన్నది చూపించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ విమానాశ్రయ ప్రాంతంలో మూడు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు ఈ పార్కింగ్ స్థలం ద్వారా నేరుగా విమానాశ్రయం లోపలకు వెళ్లే విధంగా సూచించు ట్రాక్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు .భవిష్యత్తులో మరిన్ని ప్రయాణికుల సౌకర్యార్థము దివ్యాంగుల కొరకు మరిన్ని సదుపాయాలు మెరుగుపరుస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు .ప్రధానమంత్రో ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఈ దివ్యాంగుల కు ఏర్పాటు చేసిన పార్కింగ్ ట్రాక్ ఎంతో దోహద కరంగా ఉంటుందని అయన పేర్కొన్నారు .అదే విధంగా ఇటీవలే మహిళా ప్రజా మరుగుదొడ్లలో ఏర్పాటు చేసిన శానిటరీ మిషన్ నాప్కిన్స్ ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో స్థానికులు, మహిళలు ,విమానాశ్రయ సిబ్బంది పాల్గొన్నారు .

నాణ్యమైన ఉత్పత్తులు అందించడమే లక్ష్యం

కోవెల్ ఫౌండేషన్ ఛైర్మన్ చలపతి



రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న యుగంధర్‌రెడ్డి

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: అంతరించిపోతున్న, సేంద్రీయ ఉత్పత్తులపై ప్రజలకు అవగాహన కల్పించి నాణ్యమైన ఉత్ప త్తులను అందించడమే కోవెల్ ఫౌండేషన్ లక్ష్యమని సంస్థ ఛైర్మన్ పి.చలపతి తెలిపారు. బుధవారం బీచ్‌రోడ్డులో వైఎంసిఏ హాలులో కోవెల్‌ఫౌండేషన్ 24వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సేంద్రీయ కూరగాయులు, పప్పుదినుసులు వలన కలిగే లాభాలను వివరిం చారు. చిత్తూరునుంచి విశాఖ వరకూ సంస్థ తరుపున వివిధ కార్యక్రమాలు నిర్వహిందా మన్నారు. గిరిజన వైద్యవిదానం అంతరించిపోతున్న కాల౦ంగా లయ ఆర్గనైజేషన్ ద్వారా ఉత్సా హవం తులకు శిక్షణ ఇప్పించి గిరిజన గ్రామాల్లో వైద్య సేవలం దిస్తున్నామన్నారు. అంతరించిపోతున్న హెర్బల్ ఉత్పత్తు లను తిరిగి వృద్ధి చేయడానికి కృషిచేస్తున్నామన్నారు. సం స్థ ఆద్వర్యంలో సేంద్రీయ పద్దతిలో కాఫీ తయారుచేసే విదానాన్ని అమలుచేశామని దీనివలన 33శాతం అధిక దిగుబడు లొస్తున్నా యన్నా రు. వారి ఉత్పత్తుల్లో శ్రీవరి విదానం వలన ఎకరానికి రూ.4వేలు ఖర్చుతగ్గి దిగుబడి ఏడు బస్తాలు అధికంగా వస్తుందన్నారు. ఇలాంటి 24 ర కాల విజయగాథలు ఈ ఫౌండేషన్ ద్వారా సాదిం చామన్నారు. కోవెల్ ఫౌండేషన్ చేస్తున్న అన్ని కా ర్యక్రమాల్లో డాబర్‌ఇండియా కంపెనీ తన వంతు పాత్ర పోషి స్తున్నందుకు అభినందనలు తెలిపారు. సంస్థ సా దించిన విజయగాదలను ఆవిష్కరించారు. తూర్పు గోదావరి, విశాఖజిల్లాల్లో వున్న సేంద్రీయ ఉత్పత్తులను ఎగ్జిబిషన్‌గా ప్రదర్శనకు వుంచారు. సంస్థ మేనేజింగ్ ట్ర స్టీ యుగందర్ రెడ్డి అధ్యక్షతన జరిగి న ఈకార్యక్రమంలో ఆర్‌వైఎస్ఎస్ విజయవాడ డీపీఎం జి.ముర ళీధర్, డాబర్‌ఇండియా లిమిటెడ్ ప్రతినిధి డాక్టర్ బృందావన్, ఆర్‌వైఎస్ఎస్ విశాఖ డీపీఎం దాస్, సిఈఓ వి కృష్ణారావు ,జీసీ సీ మార్కెటింగ్‌జీఎం అశోక్‌కుమార్ పాల్గొన్నారు

విద్యార్థులంతా లక్ష్యసాధనతో చదవాలి

ఓరియంటల్ ఇన్సూరెన్స్ సీఆర్ఎం విజయసారథిసాయి



కార్యక్రమంలో పాల్గొన్న సీఆర్ఎం విజయసారథి సాయి

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: విద్యార్థులం తా కష్టపడి లక్ష్యసాధనతో చదివి విజ యాల్ని అందుకోవాలని ఓరియంటల్ ఇ న్సూరెన్స్ కంపెనీ చీఫ్‌రీజనల్ మేనే జర్ పి.విజయసారథిసాయి సూచిం చారు. బుధవారం ఏవీఎన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన చిత్ర లేఖన ప్రదర్శనకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓరియంటల్ ఇన్సూరెన్స్‌కంపెనీ తరు పున రూ.4.5 లక్షలు సియస్ఆర్ ని ధులు పాఠశాలకు ఇచ్చామన్నారు. ఈ నిధులతో విద్యార్థులకు దుస్తులు, పుం స్తకాలు అందించడంతో పాటు లేబరేట రీ పరికరాలు, గ్రంథాలయంలో పుస్త కాల కొనుగోలు తదితర పనులకు ఈ నిధులను పాఠశాల సిబ్బంది ఉపయో గించారని తెలిపారు. పిల్లలు శ్రద్ధగా చదువుకుని ప్రతిభావంతులైతే కార్పొ రేట్ కంపెనీలు మరింత సహాయం చేస్తాయన్నారు. ఈకార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఏవీ అడీన్ భానోజీరావు, పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు నర్సింగరావు, ప్రధా నోపాధ్యాయుడు వెంకట్రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూమికి చేరిన వ్యోమగాములు

(మొదటి పేజీ తరువాయి)

కజకిస్థాన్‌లో ల్యాండ్ అయ్యా రు. రష్యాకు చెందిన అలెగ్జాండర్ మిసర్కిన్, అమెరికాలోని నాసా వ్యోమగాములు మార్క్ వాండే, జోయ్ అకాబా అయిదు నెలల పాటు ఐఎస్ఎస్‌లో పనిచేసి కింద కు వచ్చారు. ముగ్గురు వ్యోమ గా ములు భూమిపైకి ల్యాండ్ అయ్యే ఆపరేషన్ ప్రణాళిక ప్రకారం పూర్త యిందని, ముగ్గురు సురక్షితంగా ఉన్నారని రష్యా స్పేస్ ఏజెన్సీ వెల్ల డించింది. 40ఏళ్ల మిసర్కిన్ నిన్న ఐఎస్ఎస్ కమాండ్ పదవిని ఆం టోన్ షకప్లెరోవ్‌కు అప్పగించారు.

రుణాలపై నిఘా

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పుడికప్పుడు నమోదు చేస్తూ ప్రతి రుణానికి సంబంధించిన ట్రాక్ రికార్డును నిర్వహించాలి. దీని ద్వారా రుణాల మంజూరు, నిర్వాహణ, రికవర్ చేయడం వంటి వాటిలో పారదర్శకత పెరుగుతుంది. మొన్న పంజాబ్ నేషనల్ బ్యాంకులో వెలుగు చూసిన కుంభకోణం 11 వేల 400 కోట్ల అని ప్రాథమికంగా తెలిసింది. కాగా పిదప ఆ మొత్తం 13 వేల 700 కోట్లని స్పష్టమైంది. ఒక బ్యాంకుకు సంబంధించిన వ్యవహారం బయటపడడంతో దేశంలోని ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకుల పరిస్థితి ఏవిధంగా ఉందో స్పష్టత రావలసి ఉంది. ఈ కారణంగానే ఆర్థిక శాఖ బ్యాంకులకు నిర్దేశాలు జారీచేస్తూ 15 రోజులు గడువు కూడా విధించింది.

కదలనున్న అవినీతి పుట్ట: ప్రభుత్వ తాజాగా తీసుకున్న నిర్ణయంతో వివిధ ప్రభుత్వ రంగ వాణిజ్య బ్యాంకుల్లో ఏళ్ళ తరబడి సాగుతున్న అవినీతి వ్యవహారాల గుట్టు బయటపడే పరిస్థితులు కనబడుతున్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకు వ్యవహారం బయట పడిన నాడే ఇతర బ్యాంకులు కూడా పెద్ద మొత్తాల్లో మొండి బకాయిలు ఉన్నాయని సూచన ప్రాయంగా తెలిసింది. ఇప్పుడు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బ్యాంకులు రూ. 50 కోట్లు, ఆపై మొత్తాల రుణాల వివరాలు వెల్లడించవలసి ఉంది. దీంతో బ్యాంకులు అడ్డుగోలుగా, ఇష్టారాజ్యంగా మంజూరు చేసిన రుణాల వివరాలన్నీ బయటపడతాయి. దీంతో అస్మదీయులకు లబ్ధి చేకూర్చడానికి అక్రమంగా రుణాలు మంజూరు చేసిన బ్యాంకు అధికారులకు, కోట్లకు పడగలెత్తి కూడా వడ్డించేవాడు మనవాడే కదా అని, తీర్చే అవసరం లేనేలేదని ఇష్టం వచ్చినట్టు రుణాలు తీసుకుని దర్జాగా వ్యాపారాలు చేసుకుంటున్న బడాబాబులకి గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి.

ఐదేళ్ళుగా వేల కోట్లు:

గడచిన ఐదేళ్ళుగా వివిధ ప్రభుత్వ బ్యాంకుల నుంచి రూ. లక్ష కంటే ఎక్కువ మొత్తంలో రుణాలు తీసుకున్న వారి సంఖ్య ఎనిమిది వేల కంటే ఎక్కువే ఉంది. వీరంతా బ్యాంకులకు చెల్లించవలసిన మొత్తం సుమారు 9.6 బిలియన్ డాలర్లు. దీనిని బట్టి రుణాల మంజూరులో పారదర్శకత లోపించిన వైనం స్పష్టమవుతోంది. ఈ వివరాలను పరిశీలించిన ఆర్థిక శాఖ బ్యాంకుల్లో జరుగుతున్న వ్యవహారాలను చక్కదిద్దే పని చేపట్టింది. ఈ నిర్ణయంతో అవినీతికి పాల్పడిన బ్యాంకు అధికారులతో పాటు, సరైన కారణాలు లేకుండా రుణాలు ఎగవేసిన వారి వ్యవహారం కూడా బయటపడనుంది. ఆలస్యంగానైనా ఆర్థిక శాఖ తీసుకున్న నిర్ణయం మంచి ఫలితాలనిస్తుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

శ్రీగౌరీ నిత్యాన్నదాన సత్రం రెండవ అంతస్తు పనులు ప్రారంభం



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ : శ్రీశైలంలో నిర్మించిన శ్రీ గౌ రీ నిత్యాన్నదాన సత్రం 2వ అంతస్తు నిర్మాణం పనులు ఊపందుకున్నా యి.ఈ మేరకు ద్వారబం ధంను సంప్రదాయ బద్ధం గా కేంద్ర గౌరి (గవర) సేవాసంఘం అధ్యక్షుడు మళ్ల గౌరీశంకర్ అధ్య క్షతన బుధవారం ఏర్పా టు చేసారు. వేకు వజా ము నుండి ప్రత్యేక పూజ లు చేసారు. నిర్మాణ పను లను త్వరితగతిన పూర్తి చేసి జాతికి అంకితం చే యనున్నట్లు సంఘ అధ్య క్షుడు తెలిపారు. ఇప్పటికే మొదటి అంతస్తు నిర్మాణం పనులు పూర్తయ్యా యని రెండవ అంతస్తు నిర్మాణంలో భాగంగా ఈ ద్వారబంధం ఏర్పాటు ముహూర్తం జరిగిందని పేర్కొన్నారు. ఈ అన్నదాన సత్రంలో 16గదులు, అధునాతన వసతులతో కూడిన సౌకర్యాలతో ఆలయ ప్రాంగణానికి దగ్గరలో ఉన్న ఈ అన్నదాన సత్రం శ్రీశైల స్వామి క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎంతో ఉపయో గకరంగా ఉంటాయని, వివాహాది శుభకార్యములకు (జాతీయులకు) ఉపయో గపడు తుందన్నారు. దాతలు (జాతీయులు) తమ విరాళాలను కేంద్ర గౌరి గౌరవ సేవా సంఘం రైల్వే న్యూకాలనీ తాటిచెట్లపాలెం కార్యాల యం లో సంప్రదించగలరని ఆయన పేర్కొన్నారు ,మరిన్ని వివరాల కోసం 0891-2549 502,9246630546 సంప్రదించ వచ్చని తెలిపారు . ఈ కార్య క్రమంలో దొడ్డి రామారావు , మళ్ల సత్యనారాయణ బొడ్డేటి బాను, బొడ్డేటి కిరణ్, కర్రి నాయుడు, జాతీ యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

ఎడిటోరియల్

పంచాంగం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరరుతువు
ఫాల్గుణ మాసం
శుక్లపక్షం

ఫాల్గుణ శు. చతుర్దశి ఉ.8:58 వరకు
పూర్ణిమ (మర్నాడు ఉ. 6:22 వరకు)
మఘ రా. 11:38 వరకు
వర్జ్యం మ. 12:36 నుండి 2:04 వరకు
దు.ము. ప. 9-57 నుండి 11-00 వరకు
పు.దు.ము.మ 2-49 నుండి 3-42 వరకు
రా.కా.మ.1-30 నుండి 3-06 వరకు

విశాఖపట్నం
గురువారం 1-3-2018

నిరంకుశ పోకడ

అవినీతి వ్యతిరేక ఉద్యమం పేరుతో పార్టీలో ప్రత్యర్థులందరినీ అడ్డు తొలిగించుకున్న జిన్‌పింగ్ ఇపుడు ప్రభుత్వ యంత్రాంగంపై పట్టుబిగించటం ఆందోళన కలిగించేదే. వన్ రోడ్ వన్ బెల్ట్ పేరుతో వర్తక వాణిజ్యాలలో ఆధిపత్యానికి పావులు కదుపుతున్న చైనా, ఇప్పటికే ఆసియాలో ప్రాంతీయాధిపత్యం చలాయిస్తున్నది. నేటి ఆధునిక ప్రపంచంలో కమ్యూనిస్టు ప్రభుత్వాల పేర ఉనికిలో ఉన్న దేశాలన్నీ ఏక వ్యక్తి పాలనతో నియంతృత్వ వ్యవస్థలుగా మారాయి. ఈ తరుణంలో అతిపెద్ద ఆర్థిక, సైనిక శక్తి కలిగిన చైనా అదే బాటలో నడిస్తే ప్రపంచశాంతి సుస్థిరతలకు తీవ్ర విఘాతంగానే భావించాలి. చైనా కమ్యూనిస్టు పార్టీ (సీపీసీ) కేంద్ర కమిటీ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు ఉన్న రెండు పర్యాయాల పరిమితిని తొలిగించాలని చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌కు సిఫారసు చేసింది. దీన్ని చైనా కమ్యూనిస్టు పార్టీ అధినేత జిన్‌పింగ్ చైనా పీపుల్స్ కాంగ్రెస్ (పార్లమెంటు)లో ఆమోదానికి పెట్టే అవకాశం ఉన్నది. కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమి టీ సభ్యులే పార్లమెంటు సభ్యులుగా కూడా ఉండే చైనాలో పరిణామాలు చూస్తే, సీపీసీ నిర్ణ యం ఆమోదం పొందడటం లాంఛనమేనని చెప్పుకోవచ్చు. ఇదే జరిగితే చైనా శాశ్వత అధ్యక్షుడిగా జి జిన్‌పింగ్ అధికారం చలాయించే అవకాశం ఏర్పడుతుంది. ఇటువంటి పరిణామాలేవో జరుగుతాయని గతేడాది అక్టోబర్‌లో వారం రోజులపాటు జరిగిన చైనా కమ్యూనిస్టు పార్టీ 19వ కాంగ్రెస్ మహాసభలనాడే అవగతమైంది. కేంద్రకమిటీ సభ్యులు, పొలిట్‌బ్యూరో సభ్యుల ఎంపికతో పాటు అన్నివిధాన నిర్ణయాలన్నీ జిన్‌పింగ్ కనుసన్నల్లోనే జరిగాయి. పార్టీ, ప్రభుత్వ యంత్రాంగమంతా జి అనుయాయులతోనే నిండిపోయింది. నవచైనా అభివృద్ధికి, సోషలిస్టు చైనా నిర్మాణానికి విశేష కృషి చేస్తున్న జిన్‌పింగ్ కృషిని శ్లాఘిస్తూ, ఆయన రచనల ను సీపీసీ రాజ్యాంగంలో పొందుపర్చాలన్న నిర్ణయం కూడా జరిగింది. ఇది జిన్‌పింగ్‌కు చైనా ప్రభుత్వంలోనూ, పార్టీపైనా ఉన్న ఆధిపత్యాన్ని తేటతెల్లం చేసింది. అయితే ఇది చైనా కమ్యూనిస్టు పార్టీని ప్రభావితం చేయటంతోనే ఆగదు. అధికారాలన్నీ ఒక వ్యక్తి గుప్పిట్లో చేరటం నియంతృత్వానికి పునాదులు పద్దాయనటానికి నిదర్శనాలుగానే భావించాలి. చైనా చరిత్రలో నవ చైనా నిర్మాతగా ప్రఖ్యాతిగాంచిన మావో తర్వాత మరో వ్యక్తి రచనలు సీపీసీ రాజ్యాంగంలో చేరటం ఇదే మొదటిసారి. చైనా మీడియా, ప్రభుత్వ వర్గాలు ఏం చెప్పి నా, మావో సరసన ఆయన చేరటం జిన్‌పింగ్ త్యాగానికీ, చైనా అభివృద్ధికి ఆయన చేసిన కృషికి దక్కిన గౌరవంగా భావించాల్సిన అవసరం లేదు. 1976లో మావో జెడాంగ్ మరణం తర్వా త చైనా కమ్యూనిస్టు పార్టీకి నేతృత్వం వహించిన నాయకులంతా క్రమక్రమంగా పార్టీలో, ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో స్వేచ్ఛా మార్కెట్ విధానాలను అనుసరిస్తూ వచ్చారు. డెంగ్ జియావో పింగ్ మొదలు జియాంగ్ జెమిన్, హు జింటావో కాలందాకా విదేశీ పెట్టుబడులకు ద్వారా లు తెరిచారు. అయితే ఆర్థిక రంగంలో మార్పులకు అనుగుణంగా రాజకీయరంగంలో స్వేచ్ఛను కల్పించలేదు. ఈ నేపథ్యంలోంచే చైనా విద్యార్థులు స్వేచ్ఛ కోసం తియాన్‌మిన్ స్క్వైర్‌లో మహా ప్రదర్శన నిర్వహించారు. ఈ విద్యార్థుల ప్రదర్శనను చైనా పాలకులు తిరోగమన, విచ్ఛిన్నచర్యగా అభివర్ణిస్తూ యుద్ధట్యాంకులతో తొక్కించి విద్యార్థుల ను రక్తపుటేరుల్లో ముంచారు. యుద్ధట్యాంకుల కింద అనేకమంది ప్రదర్శనకారులు నలిగి ప్రాణాలు విడిచారు. ఇది ఆధునిక చరిత్రలో చైనా పాలకులు తలపెట్టిన ఘోర దమనకాండగా నిలిచిపోయింది. సరళీకృత ఆర్థికవిధానాలు అవలంబిస్తూ వస్తున్న చైనా పాలకులు, ఆర్థిక విధానాల ఫలితంగా అనివార్య వ్యక్తీకరణగా ముందుకు వచ్చిన విద్యార్థుల ఆకాంక్షలను తప్పుబట్టి, రక్తపుటేరుల్లో ముంచటం చైనా రాజకీయ వ్యవస్థ నిరంకుశ పోకడలకు అద్దం పడుతున్నది. ఈ క్రమంలోం చే ప్రపంచమంతా విద్యార్థుల పట్ల చైనా దమననీతిని తప్పుబట్టింది, ఫాసిస్టు చర్యగా ఖండించింది. జి జిన్‌పింగ్ అధికారంలోకి వచ్చిన తర్వాత చైనాకు స్వేచ్ఛా వాయువులు అందించడానికి బదు లు మరింత నిరంకుశత్వాన్ని పాదుగొల్పి జూస్తున్నారు. సాంస్కృతిక విప్లవకాలంలో జిన్‌పింగ్ తం డ్రితో పాటు ఉన్నత, సుఖమయ జీవితాన్ని వదిలి పల్లెలో కట్టె మంచంపై పడుకొని పందులు కాయాల్సి వచ్చింది. నాటినుంచి పట్టువదలని విక్రమార్కునిలా మార్క్సిజంపై మాస్టర్స్ డిగ్రీ చేసి పార్టీలో ప్రాథమిక సభ్యునిగా, ప్రధాన నగరానికి మేయర్‌గా ఎదిగారు. మెట్టుమెట్టుగా ఎదిగి ఇప్పుడు చైనా దిశ, దశను మార్చే శక్తిమంతమైన నేతగా మారారు. ఏదేమైనా సోషలిస్టు తరహా రాజకీయ ఆర్థిక విధానంలో సమిష్టి పని విధానానికి, ప్రజా భాగస్వామ్యానికి పెద్దపీట వేయాల్సిన చోట వ్యక్తి స్వామ్యానికి పునాదులు పడటం నియంతృత్వానికి పట్టం కట్టడంగానే భావించాలి. చైనా కమ్యూనిస్టు పార్టీ వ్యవహారాలపై నిష్ణాతురాలైన మార్గరెట్ లూయిస్ అనే న్యాయశాస్త్ర ప్రొఫెసర్ వెలిబుచ్చిన అభిప్రాయాలు గమనార్హమైనవి. జిన్‌పింగ్ విధాన నిర్ణయాల్లో సీపీసీలోని అత్యున్నత నేతల భాగస్వామ్యాన్ని కూడా సహించనిస్థితిలో ఉన్నారు. ఆయన ప్రభుత్వంపై గుత్తాధిపత్యానికి ప్రయత్నిస్తున్నాడని లూయిస్ పేర్కొన్నారు. అవినీతి వ్యతిరేక ఉద్యమం పేరుతో పార్టీలో ప్రత్యర్థులందరినీ అడ్డు తొలిగించుకున్న జిన్‌పింగ్ ఇపుడు ప్రభుత్వ యంత్రాంగంపై పట్టుబిగించటం ఆందోళన కలిగించేదే.

పునరుత్పాదక అగ్రరాజ్యాలు

కొత్త వలసవాద యుగం?

ఈ నేపథ్యంలో భవిష్యత్తు ఎట్లా ఉంటుందనే విషయమై రెండు రకా ల వ్యాఖ్యానాలు వినిపిస్తున్నా యి. మొదటిది- ఒపెక్ తరహాలో కొత్త సంస్థ ఏర్పడు తుంది. ఇది సిలికాన్, రాగి, లిథియం, లాంథనైడ్స్ వంటి కీలక వనరులను తమ అదుపులో పెట్టుకుం టుంది. రెండవది- 21వ వ శతాబ్దపు వర్ధమాన దేశాల వలసవాదం సాగుతుంది. ఇది సూపర్ ఎకానమీలను సృష్టిస్తుంది. భవిష్యత్తు ఈ రెండు విధాలలో, ఏ రూపేణా ఉన్నా, గతంలో చమురు, సహజవాయువు విషయంలో జరిపినట్టుగా, కీలక పునరుత్పాదక వనరులను చేతిలో పెట్టుకొని ప్రత్యర్థి రాజ్యాలకు అందకుండా చేస్తుంటాయి. కొత్త పరిణామంలో ఒక అనుకూలాంశం కూడా ఉన్నది. పర్యావర ణహిత ఇంధనానికి అవసరమయ్యే రసాయనికాలకు, శిలాజ ఇంధనాలకు తేడా ఉంటుంది. చమురు, సహజవాయువు వినిమయ వస్తువు లు. సహజవాయువు కేంద్రం ఒకసారి నిర్మిస్తే, నిరంతరం వాయుసరఫరా ఉండాల్సిందే. లేకపోతే ఉత్పత్తి ఆగిపోతుంది. పెట్రోలుతో నడిచే కార్లకు, నిరంతరం ఇంధనం సరఫరా చేయవలసిందే. కానీ పవన విద్యుత్తు కోసం పరికరాలు ఏర్పాటు చేస్తే, గాలి ఉన్నంత వరకు నడుస్తూనే ఉంటుంది. (గాలి వీచడం ఆగిపోదు) అయస్కాంతాలకు నియోడైమియమ్, జనరేటర్ వైండింగ్ కోసం రాగి మాదిరిగా నిరంతర అవసరం ఉండదు. సౌర, పవన, తరంగ విద్యుత్తు కోసం ఒకసారి ఆయా కేంద్రాలను నిర్మిస్తే, ఇతర ఖర్చులు ఏవీ లేకుండా చాలా కాలం ఉత్పత్తి సాగు తూనే ఉంటుంది. కార్లకు, విద్యుత్ పరికరాలకు మన్నిక ఎక్కువ కాలం ఉండదు. అందువల్ల లిథియం కోసం నిరంతర డిమాండ్ ఉం టుంది. రిసైక్లింగ్ విధానాన్ని మెరుగుపరచుకుంటే, డిమాండ్‌ను తట్టుకోవచ్చు. బొగ్గు, చమురు, సహజవాయువు సరఫరాలను అడ్డుకోవ చ్చు. కానీ సౌర, పవన విద్యుత్‌కు అవరోధం కలిగించడం సాధ్యం కాదు. అందువల్లనే అమెరికా రక్షణ శాఖ పర్యావరణహిత ఇంధనాన్ని జాతీయ భద్రతకు కీలకమైనదిగా గుర్తించింది.

శిలాజ ఇంధనాల యుగం ఇక ఎంతో కాలం ఉండదు. లిథియం, రాగి, అరుదైన లోహాల వనరుల గల కొత్త దేశాలు తమ ప్రాభవం చాటుకుంటాయి. ప్యారిస్ ఒప్పందం ప్రకారం ప్రపంచ దేశాలు శిలాజ ఇంధనాల వాడకం నిలిపివేసి కొత్త వనరుల వైపు మళ్ళితే.. అంతర్జాతీయ రాజకీయాలు ఎట్లా ఉంటాయి?

కొత్త అగ్రరాజ్యాలు రాజకీయ, ఆర్థిక పెత్తనాన్ని సంతరించుకోవడానికి ముందే, ఏ దేశమైతే పర్యావరణ హిత ఇంధన మౌలిక వసతులను ఏర్పాటు చేసుకుంటుందో, ఆ దేశం లిథియం, రాగి వంటి వనరులు చిక్కకుండా సాగించే ఒత్తిడుల నుంచి బయటపడుతుంది. ఈ విషయంలో వెనుకబడితే అధిక మూల్యం చెల్లించవలసి ఉంటుంది. భవిష్యత్తులో చమురు ఉత్పత్తి దేశాల ప్రాధాన్యం ఉండదు. అందువల్ల పర్యావరణ హిత ఇంధనాల ఉత్పత్తికి అవసరమైన వనరులు గల దేశాలు వాటిని ఇప్పుడే చౌకగా అమ్మివేయవద్దు. వాటిని కాపాడుకోవాలె.

ఇరువయ్యవ శతాబ్దంలో బొగ్గు, చమురు, సహజ వాయు వులు ప్రాధాన్యం వహించాయి. కానీ పర్యావరణ హితమైన ఇంధనం వైపు ప్రపంచం అడుగులు వేసినప్పుడు కొత్త ముడిపదార్థాలు ప్రాధాన్యం వహిస్తాయి. ఉదాహరణకు- సౌర విద్యుత్తును ఉత్పత్తి చేయాలనుకుంటే, సిలికాన్ సాంకేతిక పరిజ్ఞానం అవసరం. ఇందుకోసం క్వార్ట్జైట్ శిలలు ప్రాధాన్యం పొందుతాయి. బ్యాటరీలకు లిథియం అవసరం అవుతుంది. కొన్ని అరుదైన లోహాలు కూడా అవసరమవుతాయి. ఉదాహరణకు.. పవన టర్బైన్ జనరేటర్ల అయస్కాంతాల కోసం నియోడిమియం వంటి లాంథనైడ్స్ అవసరమవుతాయి. పవన విద్యుత్‌కు వాహకంగా రాగి అవసరం ఉం టుంది. జెనరేటర్ వైండింగ్, కేబు ల్స్, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇన్‌వెర్టర్లు మొదలైన వాటికి రాగి అవసరం ఉంటుంది.

కార్బన్ నుంచి సిలికాన్, రాగి, లిథియం, కొన్ని అరుదైన లోహాల వైపు ప్రపంచం మళ్ళినప్పుడు భవిష్యత్తు ఎట్లా ఉంటుందనేది ఆలోచించవలసిన విషయం. కొత్తగా అవతరించే పునరుత్పాదక అగ్ర రాజ్యాలు ఏమిటనేవి సుపరచితమైనవే. సిలికాన్ ఉత్పత్తికి అవసరమయ్యే క్వార్ట్జైట్ చైనా, రష్యా, అమెరికా దేశాల్లో లభిస్తుంది. బ్రెజిల్, నార్వేలలో కూడా దొరుకుతది. అమెరికా, చైనాలలో రాగి ఎక్కువగా దొరుకుతుంది. కానీ క్రమంగా ఈ దేశాల్లో రాగి నిలువలు తగ్గిపోతున్నయి. అందువల్ల చిలీ, పెరు, కాంగో, ఇండోనేషియా ముందుకు వస్తున్నయి. చైనా, అర్జెంటీనా, ఆస్ట్రేలియా కన్నా చిలీలో ఎక్కువగా లిథియం నిలువలున్నాయి. బొలీవియా, అమెరికాలలో తక్కువ నాణ్యత గల లిథియం నిలువలున్నాయి. వీటిని ఇంకా వెలికితీయ డం మొదలుపెట్టలేదు. అరుదుగా లభించే వనరులు చైనా, రష్యా, బ్రెజిల్, వియెత్నాం దేశాల్లో ఎక్కువగా ఉన్నాయి. శిలాజ ఇంధనాలను ఉత్పత్తి చేసే దేశాల్లో, అమెరికా, చైనా, రష్యా, కెనడా అతి సులభంగా కొత్త పర్యావరణ హిత ఇంధన వనరుల వైపు సులభంగా మళ్ళగలవు. కొత్త మార్పులను రాజకీయంగా అవరోధించే అమెరికాపై కొత్త వనరుల ప్రభావం ఉండదు. అయితే కొన్ని దేశాలు తమ సహజ వనరుల వల్ల ప్రాధాన్యం పొందుతయి.


పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ (ఒపెక్)లో పద్నాలుగు దేశాలు ఉన్నాయి. ప్రపంచంలోని చమురు వనరుల్లో సగం ఈ దేశాల్లోనే ఉన్నాయి.

ఉత్పత్తిలోనూ వీటిదే అగ్రస్థానం. పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్ప త్తి చేయడానికి అవసరమయ్యే ముడి పదార్థాలు భవిష్యత్తులో కీలకమవుతాయి. కనుక ఈ ముడి పదార్థాలు గల దేశాలు కూడా ఇదే రీతిలో ఒక సంస్థగా ఏర్పడవచ్చు.

ఈ క్రమంలో ఇప్పుడు పశ్చిమా సియా దేశాలకు గల గుత్తాధిపత్యం భవిష్యత్తులో మధ్య ఆఫ్రికా, దక్షిణ అమెరికా వైపు మారవచ్చు. అయితే ఈ మార్పు శాంతియుతంగా ఉండదు. ఇరువయ్య వ శతాబ్దంలో అనే యుద్ధాలకు చమురు క్షేత్రాలపై నియం త్రణే కారణం. యూరోపియన్ వలసవాదానికి మొదట ఆహారం, ముడి పదార్థాలు, ఖనిజాలు కారణం. ఆ తర్వాత చమురు ప్రధాన వనరుగా వలసవాదం సాగింది. పునరుత్పాదక ఇంధనాల ముడి పదార్థాల వైపు మొగ్గు కూడా ఇదే రీతిలో సాగవచ్చు. టర్బైన్స్, సౌర ఫలకాలు, బ్యాటరీల కోసం అవసరమైన పదార్థాల సరఫరా నిరంతరం సాగేలా పెద్ద దేశాలు జాగ్రత్త పడుతాయి.

ఈ క్రమంలో కొత్త వలసవాద యుగం ప్రారంభమవుతుంది. చైనా ఇప్పటికే ఆర్థిక వలసవాదాన్ని ప్రారంభించింది. ముడిపదార్థా ల నిరంతర సరఫరా కోసం వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నది. గత దశాబ్దంలో ఆఫ్రికాలోని గనుల తవ్వకంపై భారీగా పెట్టుబడులు పెట్టింది. పెరూ, చిలీ వంటి దేశాలతో ఒప్పందాల ద్వారా అమెరికా ఆర్థిక ప్రాబ ల్యం దక్షిణ అమెరికాకు విస్తరించింది.

బుద్ధుడు సందేశాలు



రాజుకి వైద్యుని హితవు

"నాకు రాజు తప్ప తండ్రి ఎవరో తెలియదు. ఎప్పుడూ చూడలేదు. ఎవరమ్మా నా తండ్రి? ఆయన ఎలా ఉంటాడు?" అని అడిగాడు. యశోధర పుత్రుడిని ఎత్తుకొని గవాక్షం నుంచి బుద్ధుడిని చూపించింది. "అదిగో అక్కడ భోంచేస్తున్నాడు చూడు, ఆయనే మీ తతండ్రి" అని చెప్పింది. రాహులుడు అప్పుడు బుద్ధుని దగ్గరకు వెళ్లి, సూటిగా ఆయన ముఖంలోకి చూస్తూ, నిర్భయంగా, ప్రేమతో, నాన్నా అన్నాడు. "నీ వంటి శ్రమణుని నీడ కూడా ఆనంద నిలయమే"అని తన మనస్సులోని మాట చెప్పాడు. తథాగతుడు భోజనం పూర్తిచేసి, కుమారుని ఆశీర్వదించి, రాజ భవనం నుంచ వెళ్లిపోయారు. రాహులుడు తండ్రిని అనుసరించి బయటకు నడిచాడు. తండ్రిని "వారసత్వ మివ్వనా" అని అడిగాడు. ఆ కుర్రవాడిని ఎవరూ అడ్డు పెట్టలేదు. తండ్రి కూడా నివారించలేదు. అనంతరం బుద్ధుడు సారి పుత్రుని వైపు తిరిగి ఇలా అన్నాడు. "నా కుమారుడు వారసత్వాన్ని కోరుతున్నాడు. నశించిపోయే నిధులను నేనివ్వలేను. వాటి వల్ల బరువు బాధ్యతలు, కష్టాలు, శోకాలు ఎక్కువవుతాయి. పవిత్ర జీవితమనే వారసత్వాన్ని మాత్రం నేనివ్వగలను. అది ఎన్నటికీ నశించని నిధి." తర్వాత రాహులుని సంబోధింస్తూ బుద్ధుడిలా అన్నాడు. "కుమారా! వెండి బంగారాలు, రత్న మాణిక్యాలు నా దగ్గర లేవు. ఆధ్యాత్మిక నిధులు తీసుకొనడానికి సిద్ధంగా ఉంటే, వాటిని భద్రపరుచుకొని, అనుసరించే సామర్థ్యం నీకుంటే, నీకు నాలుగు ఆర్య సత్యాలను ఇస్తాను. అవి నీకు అష్టాంగ ధర్మ పథాన్ని బోధిస్తాయి. అత్యున్నతమైన శాశ్వతమైన ఆనందాన్ని సాధించడానికి జీవితమంతా అంకితం చేస్తున్న సహోదర బృందంలో చేరాలని కోరుకొంటున్నావా?" "అవును" అన్నాడు రాహులుడు గట్టిగా, "నేను బౌద్ధ సంఘంలో చేరాలనుకొంటున్నాను" అని చెప్పాడు. రాహులుడు బౌద్ధ భిక్షువుగా సంఘంలో చేరాడని విని శుద్ధోదనుడు విచారించాడు. కుమారులైన సిద్ధార్థుని, నందుని, మేనల్లుడైన దేవదత్తుని ఈ వరకే పోగొట్టుకొన్నాడు. ఇప్పుడు మనుమడిని కూడా తనకు దూరం చేశారని బాధపడి ఆయన బుద్ధుని వద్దకు వెళ్లి మాట్లాడాడు. బుద్ధుడు రాజు చెప్పింది విని, ఇక ముందు యుక్తవయస్కులు కాని పిల్లలకు తల్లిదండ్రుల అనుమతిగాని సంరక్షకుల అనుమతిగాని లేకుండా దీక్ష ఇచ్చి సంఘంలో చేర్చుకోనని వాగ్దానం చేశారు.

రాజ వైద్యుని హితవు

సిద్ధార్థుడు జ్ఞానోదయమై బుద్ధుడు కాక పూర్వం చాలా కాలంగా ముముక్షువులలో శరీరాలను ఉపవాసాలతో శుష్కింపజేయడం ఆచారంగా ఉండేది.

దిన ఫలాలు

గురువారం -1-3-2018

మేషం: దీర్ఘకాలిక సమస్యల నుంచి బయటపడతారు. ఆధ్యాత్మిక, సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. వాహనసౌఖ్యం ఉంది.

వృషభం: దూర ప్రయాణాలు లాభిస్తాయి. జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. చేపట్టిన పనులు సాఫీగా సాగుతాయి. శుభవార్తలు అందుకుంటారు.

మిథునం: ఆర్థికవ్యవహారాలు ఆశాజనకంగా ఉంటాయి. మిత్రులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు.

కర్కాటకం: స్థిరాస్తి వివాదాలు పరిష్కారమవుతాయి. నూతన ఒప్పందాలు కుదురుతాయి. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. సోదరులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

సింహం: కృషికి తగిన ఫలితం వస్తుంది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. మిత్రుల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. ఆకస్మిక ధనలాభం ఉంది.

కన్య: బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు, ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

తుల: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. కుటుంబసభ్యులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. సోదరుల నుంచి ధన, వస్తులాభాలు పొందుతారు.

వృశ్చికం: వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా వాటిని అధిగమిస్తారు. జీవితభాగస్వామి నుంచి సహాయసహకారాలు అందుతాయి. స్వల్పలాభాలు పొందుతారు.

ధనస్సు: ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. ప్రయాణాలు, వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. సంతానం కోసం చేసే నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థికలావాదేవీలు లాభిస్తాయి.


మకరం: ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. రుణవిముక్తి పొందుతారు. మానసిక ప్రశాంతత పొందుతారు. సోదరుల నుంచి వచ్చిన సమాచారం ఆనందం కలగజేస్తుంది.

కుంభం: ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా సన్నిహితుల సహాయంతో పూర్తిచేస్తారు. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

మీనం: చేపట్టిన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైనా ధైర్యంతో ముందుకు సాగి అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. సోదరుల నుంచి ఆస్తి లాభం

ఆరోగ్యం

జుట్టు రాలిపోవడమనే సమస్యను నేటి తరుణంలో దాదాపు చాలా మంది ఎదుర్కొంటున్నారు. కారణాలేమున్నా వెంట్రుకలు రాలిపోవడమనేది ఇప్పుడు పెద్ద ఇబ్బందిగా మారింది. దీనికి తోడు చుండ్రు, నల్ల జుట్టు తెల్లబడడం వంటి ఇతర సమస్యలు కూడా వస్తున్నాయి. దీంతో శిరోజాలను సంరక్షించుకోవడం కష్టతరమవుతోంది. అయితే ఇందుకు మెంతులు మనకు చక్కని పరిష్కారాన్ని చూపిస్తున్నాయి. మెంతులతో తయారు చేసిన పేస్ట్‌ను వాడడం వల్ల పైన చెప్పిన సమస్యలన్నింటినీ తొలగించుకోవచ్చు. మరి మెంతుల పేస్ట్ ఎలా తయారు చేసుకోవాలో, దాన్ని ఎలా వాడాలో ఇప్పుడు తెలుసుకుందామా..!



మెంతుల పేస్ట్‌తో జుట్టు సమస్యలకు చెక్..!

కొన్ని మెంతులను తీసుకుని వేడి కొబ్బరినూనెలో రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయాన్నే ఆ మిశ్రమాన్ని మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని జుట్టు కుదుళ్లకు తగిలేలా పట్టించాలి. అనంతరం 20-30 నిమిషాల పాటు అలాగే ఉండి తర్వాత గోరు వెచ్చని నీటితో తలస్నానం చేయాలి. దీంతో జుట్టు సంబంధ సమస్యలన్నీ పోతాయి. శిరోజాలు కాంతివంతమవుతాయి.

పైన చెప్పిన దాంట్లో కొబ్బరినూనెకు బదులుగా పెరుగును వాడినా మంచి ఫలితం ఉంటుంది. దీంతో చుండ్రు సమస్య త్వరగా తగ్గిపోతుంది. అలాగే మెంతులను, మందార పూలతో కలిపి మెత్తని పొడిలా చేసి ఆ పొడిని జుట్టుకు పట్టించాలి. అరగంట అయ్యాక స్నానం చేయాలి. దీంతో జుట్టు రాలడం సమస్య తగ్గుతుంది. ఇతర జుట్టు సమస్యలు కూడా పోతాయి.

చరిత్రలో మార్చి 1



1901 : ఆంధ్ర రాష్ట్ర ప్రథమ శాసనసభ సభాపతి నల్లపాటి వెంకటరామయ్య జననం (మ.1983).

1908 : సుప్రసిద్ధ సాహిత్యవేత్త ఖండవల్లి లక్ష్మీరంజనం జననం (మ.1986).

1947 : అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ప్రారంభం.

1962 : యాకూబ్ అంతర్జాలంలో బహుళ ప్రాచుర్యం పొందుతున్న తెలుగు కవిత్వ వేదిక కవిసంగమం ను ప్రారంభించి నిర్వహిస్తున్నారు.

1968 : భారతీయ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి కుంజరని దేవి జననం.

1969 : భారతీయ రైల్వేలు రాజధాని ఎక్స్‌ప్రెస్ లను ప్రవేశపెట్టాయి. మొదటి రైలు ఢిల్లీ, కోల్‌కతాల మధ్య మొదలైంది.

1986 : ప్రముఖ గాయకుడు ఎన్. సి. కారుణ్య జననం.


వీరు తూర్పు గోదావరి జిల్లా పెదపూడి గ్రామంలోని మాతామహులైన కోరాడ నరసింహులు గారి ఇంటిలో మార్చి 1, 1908 న జన్మించారు. సూర్యనారాయణ మరియు సీతమ్మ వీరి తల్లిదండ్రులు. తండ్రి గారు ఉద్యోగ రీత్యా వరంగల్లుకు వచ్చారు. మాధ్యమిక, ఉన్నత పాఠశాల విద్యలు మట్టెవాడలోను, హనుమకొండలోను పూర్తయ్యాయి. తరువాత ఉన్నత విద్యకై హైదరాబాదు వచ్చి 1928లో నిజాం కళాశాలలో తెలుగు, సంస్కృతం, ప్రాచీన భారత చరిత్రలలో బి.ఎ. పట్టా పొందారు. తరువాత సిటీ కళాశాలలో అధ్యాపకులుగా చేరి 1936లో తెలుగు, సంస్కృతాలలో ఎం.ఎ. పరీక్షలో మద్రాసు ప్రెసిడెన్సీలో సర్వ ప్రథములుగా ఉత్తీర్ణులయ్యారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో అధ్యాపకులుగా చేరి, తరువాత 1946లో ఆ శాఖకు అధ్యక్షులై, 1964లో పదవీ విరమణ చేశారు. వీరి కాలంలో తెలుగు శాఖ బాగా అభివృద్ధి చెంది, తెలుగు ఎం.ఎ. చదివే విద్యార్థుల సంఖ్య పెరిగి, 1952 నుండి తెలుగులో పి.హెచ్.డి. పట్టాలకు పరిశోధన ప్రారంభమైంది. వీరు ఆంధ్ర మహాభారతం పరిశోధన ప్రతిని ఎనిమిది సంపుటాలుగా తెలుగు శాఖ పక్షాన ప్రకటించారు. వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో ఒక విద్యాసంస్థను ప్రారంభించి బాలబాలికలకు వేరువేరుగా ఉన్నత పాఠశాలలను నెలకొల్పారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రథమంగా ప్రాచ్య కళాశాలను, తెలుగు మీడియం సాయం కళాశాలను, ఒక సంగీత పాఠశాలను నెలకొల్పి, వాటికి విశాలమైన భవనాలు కట్టించారు. తన ఇంటిలోనే వేదపాఠశాలను 1980లో స్థాపించి సర్వ వర్ణాల వారికి తానే వేదాన్ని బోధించరు.

శ్రీవేంకటేశ్వర వైభవము

ఆశ్రితకల్ప భూరుహమై సప్తాచలమున అర్చావతారమున వేంచేసి యున్న శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ప్రతిదినము ఆరాధనాంగముగ కొలువు (ఆస్థానోత్సవము) జరుగును. శ్రీ స్వామివారికి ప్రతిదినము ఉష:కాలమునకు పూర్వమే సుప్రభాతము జరిగి విశ్వరూపదర్శనము ప్రారంభమగును. ఆ విశ్వరూప దర్శనమందు రాత్రియందు శ్రీస్వామివారికి బ్రహ్మాదులు ఆరాధనముచేసి తీర్థస్వీకారము చేయగా మిగిలిన తీర్థమును విశ్వరూప దర్శన పరాయణులగు భక్తులకు వినియోగమైన వెంటనే శుద్ధిజరిగి ఆరాధనాంగముగా తోమాలసేవ ప్రారంభమగును. దివ్యప్రబంధ పారాయణము, చతుర్వేదపారాయణము జరుగుచుండ పరిమళ పరిపూర్ణములగు వివిధములైన పుష్పమాలలను ఆరాధకులు శ్రీస్వామివారికి సమర్పించెదరు. తరువాత, కొలువు అమర్చియున్న సింహాసనమునకు సువర్ణ ఛత్రము, వింజామరలు, మొదలగు రాజ మర్యాదలతో వేంచేయుదురు. అచ్చట శ్రీవారికి ఆరాధనముజరిగి శ్రీవారు అర్చకులకు మాత్రాదానము చేయుదురు. ఆరాధకులు శ్రీవారి పాదములయందు మన్త్రపుష్పమును సమర్పించెదరు. మిరాశీదార్లు దివ్య ప్రబంధములను, చతుర్వేదములను, వేదాంగములను ఇతిహాస పురాణములను, కర్మసూత్రములను, బ్రహ్మ సూత్రములను వినిపించెదరు. పంచాంగములో నాటిదినమున జరుగు తిథి వారనక్షత్ర యోగ కరుణాదులను విశేషములను పరదినమునందు జరుగు తథివార నక్షత్ర యోగ కరణాదులను విశేషములను వినిపించెదరు. తరువాత శ్రీ స్వామివారికి పూర్వదినము నందు వచ్చిన ఆదాయమును నాణెముల వారిగా లేఖలను వినిపించెదరు. పూర్తి కాగానే హారతి అయి జియ్యంగార్లకు అధికారులకు మర్యాదలు జరిగి గోష్టికి ఆ ప్రసాదము వినియోగము చేయబడును. తరువాత శ్రీస్వామివారు కొలువుచాలించి రాజ మర్యాదలతో సన్నిధికి వేంచేయుదురు.

సకల కల్యాణగుణాకరుడై సకల కల్యాణప్రదాతయగు తిరుమల యందు వేంచేసియున్న శ్రీవేంకటేశ్వరస్వామివారికి ప్రతినిత్యము భక్తజన ప్రార్థనా పూర్వకముగ కల్యాణోత్సవములు జరుగును.

సహస్రకలశాభిషేకోత్సవము



కల్యాణ ప్రార్థనానిర్వహణ కాముకులై భక్తాగ్రేసరులగు యజమానులు కళత్ర పుత్రమిత్ర బంధు సమేతముగా శ్రీస్వామివారి రంగమండపమునకు వచ్చి శ్రీస్వామివారి రాకకై నిరీక్షంచుచుండ, శ్రీస్వామివారు ప్రాత:కాలారాధనమును మాధ్యాహ్నికారాధనమును పూర్తి అయిన వెంటనే తమ పట్టమహిషులగు శ్రీ భూదేవులతో సహ సువర్ణ తిరుచ్చియందు వేంచేసి వాహనములో ఆనందనిలయ విమాన ప్రదక్షిణముగా పరివారములతో మంగళవాద్యములతో రంగమండపమునకు వేంచేసి భక్త జనము నిర్నిమేషులై అత్యానందముతో చూచుచుండ ఆ వాహనము వీడి శ్రీమలయప్పస్వామివారు ఒక సువర్ణ పీఠమును, శ్రీ భూదేవులు మరియొక సువర్ణ పీఠమును అలంకరించెదరు. వెంటనే ఆచార్యుడు కల్యాణసంబంధమగు వైదికతంత్రము నారంభించి క్రమముగా శ్రీవారి యొక్కయు శ్రీభూదేవుల యొక్కయు గోత్ర ప్రవర పూర్వకముగా మంగళసూత్రధారణము మొదలగు కల్యాణ ధర్మములను నడిపించెందరు. పిమ్మట శ్రీవారు శ్రీభూదేవులు పుష్పమాలికలను మార్చుకొందురు. పిదప అక్షతారోపణము సదస్సు జరుగును. పిమ్మట శ్రీవార్లకు ప్రసాద నివేదన జరిగి యజమానులకు వస్త్రాది బహుమానములు జరుగును. తరువాత యజమానులు ధర్మపత్నీ సమేతులైన శ్రీవార్లను సేవించి కృతార్థులై మర్యాదలతో తమ తమ స్వస్థానముల ప్రవేశించెదరు.

దేవదేవుడగు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారికి భక్తజన ప్రార్థనా పూర్వకముగా ప్రతిబుధవారము సహస్రకలశాభిషేకోత్సవము జరుగును. శ్రీవారికి ఆరాధనము అయినపిమ్మట బంగారు వాకిలి ముందు ఆరాధనమండపమున ఏర్పరచిన ప్రత్యేక స్నానపీఠములయందు శ్రీభోగ శ్రీనివాసస్వామివారు, శ్రీభూదేవులతోటి శ్రీమలయప్పస్వామివారు, శ్రీ సేనాధిపతలువారు వేంచేయుదురు. వెంటనే బంధు, పుత్ర మిత్రాదులతో కూడిన అభిషేక ప్రార్థనాకాముకులగు యజమానులతో అధికారులతో కూడిన భాగవత గోష్టి, యందు ఆచార్యులవారు అభిషేక సంబంధమగు వైదికప్రక్రియ ప్రారంభించి తీర్థపూర్ణములగు సహస్రకలశములను నవలకలశములను సంస్కరించెందరు. తరువాత హోమములు జరిపి వేదఘోషలతో అభిషేకము ప్రారంభమ అంతమున నవకలశతీర్థముతో సహస్రధారాభిషేకము జరుగును. దీనిని దర్శించి తీరవలెను. శ్రీవారలు వస్త్రాభరణాదులచే నలంకరింపబడి నివేదన జరిగి అక్షతారోపణము జరుగును. యజమానులకు దర్శనము బహుమానము జరిగి స్వస్థానముల ప్రవేశించెదరు.

ఘనంగా శ్రీభవానీ విద్యానికేతన్ సైన్స్‌డే



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: మండల కేంద్రం అచ్యుతాపురంలో శ్రీ భవానీ విద్యానికేతన్ స్కూల్‌లో నేషనల్ సైన్స్‌డే బుధవారం ఘనంగా జరిగింది. నేషనల్ సైన్స్‌డే సందర్భంగా వైజ్ఞానిక ప్రదర్శన భారతదేశపు కీర్తిని ఖండంతరాలు వ్యాపింప చేసిన సర్ సీవీ రామన్ ఎఫెక్ట్‌ను నోబెల్ సైన్స్‌డే విద్యార్థులు ప్రేరణగా తీసుకొని ప్రాజెక్టులను సొంతంగా తయారుచేసి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. 6 నుండి 9వ తరగతి వరకు వైజ్ఞానిక ప్రదర్శనలో కరస్పాండెంట్ సంతోష్ కుమార్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రామకుమార్, గుణేశ్వర, వరలక్ష్మి, రూప, సోనియా తదితరులు పాల్గొన్నారు.

'హోదా' ఆందోళనపై

భాజపా నేతలు స్పందించాలి



మాట్లాడుతున్న ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి సహాయ కార్యదర్శి కనిశెట్టి సురేష్‌బాబు

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ నేడు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుందని ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి సహాయ కార్యదర్శి కనిశెట్టి సురేష్‌బాబు అన్నారు. బుధవారం ఇక్కడ జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం - 2014లోని అంశాలను, పార్లమెంటుగా సాక్షిగా ఇచ్చినటువంటి హామీ రాష్ట్రానికి ప్రత్యేక తరగతి హోదా అమలు విషయంలో తాత్సారం చేస్తుందని ఆరోపించారు. గడిచిన ఐదు బడ్జెట్‌లోను రాష్ట్రానికి కేటాయింపులో తీవ్రంగా అన్యాయం చేశారని, హక్కుగా ఇవ్వవలసిన విభజన చట్టంలో హామీలు అమలు చేయకపోగా మేము అన్ని ఇచ్చేశామని చెప్పి తీవ్రంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక తరగతి హోదాను అమలు చేయటం విషయంలో కేంద్రం తీవ్రంగా నాటకలాడు తుందన్నారు. రాష్ట్రానికి హోదా అమలు చేయాలంటే గత 11 రాష్ట్రాలకు ఇచ్చినట్లుగానే మన రాష్ట్రానికి కూడా ఇవ్వవచ్చును ఎంతవరకు ఇచ్చినటువంటి 11 రాష్ట్రాలకు చట్టంలో పొందుపరిచి ఇవ్వలేదని ఈ విషయం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అవగతమైందన్నారు. హోదాకు మించి ప్యాకేజి ఇస్తామని చెప్పి ఏ మాత్రం చట్టబద్ధత లేని హామీలు చేసి దాన్ని చట్టంలో పొందుపరుస్తామని చెప్పి ఇంతవరకు చట్టంలో ప్రత్యేక ప్యాకేజిని చేర్చకపోగా కనీసం బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని ఆరోపించారు. ఇప్పటికైనా భారతీయ జనతాపార్టీ స్థానిక నాయకులు ఆలోచించుకొని రాష్ట్ర ప్రయోజనాల గురించి మీ అధిష్టానం మీద ఒత్తిడి తీసుకొని వచ్చి విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలన్నింటిని కూడా త్వరితగతిన సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకహోదా విభజన హామీల సాధన సమితి స్థానిక నాయకులు అళ్ల ప్రవీణ్‌కుమార్, కె.నాగేశ్వరరావు, పిళ్ళా అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

గాజువాక : న్యూస్‌లీడర్

రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి మార్చి 19 వ తేదీ వరకూ జరగనున్న ఇంటర్ పరీక్షలకు అధికారులు సర్వం సిద్ధం చేసారు. ఉదయం 9 గంటల నుండి ప్రారంభమైన పరీక్ష మధ్యాహ్నం 12 గంటలవరకూ జరుగుతుంది. ప్రధానంగా గాజువాక ప్రాంతంలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలకు విద్యాశాఖ అధికారులు పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేసారు. గాజువాక ప్రాంతానికి 13 సెంటర్లలో పరీక్షలు ప్రారంభం కాగా వాటిలో రెండు సెంటర్లు పరవాడ, దువ్వాడ సెంటర్లు ఉన్నాయి. గాజువాక ప్రాంతంలో జరుగుతున్న పరీక్షా సెంటర్లను అధికారులు ప్రకటించారు. చైతన్యనగర్‌కు చెందిన నారాయణ కళాశాల, విశాఖ డైయిరీ జూనియర్ కళాశాల, శ్రీనగర్‌కు చెందిన శ్రీకృష్ణ జూనియర్ కళాశాల, ఎవికె జూనియర్ కళాశాల, ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల, చైతన్య జూనియర్ కళాశాల బాలికలు, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, శ్రామికనగర్‌లో ఉన్న యం విఆర్ జూనియర్ కళాశాల, యంఎవిపి జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఉక్కునగరం, నారాయణ జూనియర్ కళాశాల కూర్మన్న పాలెం, గవర్నమెంటు జూనియర్ కళాశాల పరవాడ కళాశాలలను పరీక్షలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకూ జరుగుతుందని తెలిపారు. పరీక్ష జరుగు సెంటర్ల వద్ద 200 మీటర్ల లోపు ఎవరినీ అనుమతించేది లేదని 144 సెక్షన్ అమయల్లో ఉందని పరీక్ష జరుగు సమయానికి గంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు తెలిపారు. మొదటి రోజు ప్రశాంతంగా పరీక్ష ప్రారంభం కావడంతో అదికారులు ఊపిరి పీల్చుకొన్నారు. ఎక్కడా ఎటువంటి అసంఘటనలు జరగకుండా సౌత్ ఏసీపి జె రామ మోహన్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేసారు.

ఎలమంచిలిలో.. ఎలమంచిలి పట్టణంలో బుధవారం నుంచి ప్రారంభమైన ఇంటర్ పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు చేశారు.

పట్టణంలో గవర్నమెంట్, జూనియర్ కళాశాల, కొక్కిరాపల్లి గవర్నమెంట్, గురుకుల పాఠశాలల్లో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, గురుకుల పాఠశాలలో 698, జూనియర్ కళాశాలలో 519 విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని, వీరికి 34తరగతి గదులు ఏర్పాటు చేయడం జరిగిందని చీఫ్ సూపరింటెండెంట్ గణేష్ తెలిపారు. విద్యార్థులందరూ ఉదయం ఎనిమిది గంటలకే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్నారని, పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు.

తుమ్మపాలలో.. మూడు మండలాలకు గాను అనకాపల్లి, మునగపాక, అచ్యుతాపురం బుధవారం నుంచి జూనియర్ ఇంటర్మీడియట్ ఆరు పరీక్షా కేంద్రాల్లో సుమారు రెండువేలకు పైగా విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని జేవో నగేష్ చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, 104 సెక్షన్ అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు తాగునీరు, వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సౌలభ్యంగా ఉండేందుకు బెంచీలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని జేవో నగేష్ చెప్పారు.

హోదా కోసం దశలవారీ పోరాటం

అనకాపల్లిరూరల్, న్యూస్‌లీడర్: సీపీఎం, అఖిలపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దశలవారీ పోరాటానికి మంగళవారం జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో తీర్మానించిందని సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యులు ఎ.బా లకృష్ణ ప్రకటించారు. మార్చి ఒకటి నుంచి విశాఖజిల్లా కలక్టరేట్ కార్యాలయం వద్ద వైసీపీ తలపెట్టిన కలక్టరేట్ ముట్టడికి సమావేశం సంఘీభావం ప్రకటించింది. మార్చి రెండు నుంచి 5వ తేదీ వరకు జిల్లాలో గల అన్ని మండల, రెవెన్యూ కేంద్రాల్లో సామూహిక నిరాహారదీక్షలు చేపట్టాలని, మార్చి 6న ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమావేశం నిర్ణయించిందని సీపీఎం నాయకులు బుద్ధ శ్రీను ప్రకటించారు.

మార్చి 4న ఉత్తరాంధ్ర చర్చావేదికపై విశాఖలో జరిగే కాగడాల ప్రదర్శనకు కూడా సమావేశం సంఘీభావం తెలుపుతుందని సీఐటీయూ డివిజన్ నాయకులు మళ్ల సత్యనారాయణ విలేకరులకు తెలిపారు. ప్రజలంతా సహకరించాలని కోరారు.

1న భోగలింగేశ్వరస్వామివారి కళ్యాణం

అనకాపల్లి, న్యూస్‌లీడర్:

సర్వకామదాంబ సమేత భోగలింగేశ్వరస్వామి వారి కళ్యాణం గురువారం నిర్వహించనున్నట్లు సర్వకామదాంబ భక్తజన కమిటీ ఛైర్మన్ కొణతాల అప్పలనాయుడు (కారుబాబు) ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం నాలుగు గంటలకు అమ్మవారి సారె ఊరేగింపు, పల్లకీ సేవ అతి వైభవంగా జరుగుతుందని ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపను పొందాలని కోరారు.

అక్రమ నిర్మాణాలను అరికట్టాలి



టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్:

నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని పట్టణానికి చెందిన యల్లపు శ్రీకృష్ణదేవరాయులు జీవీఎంసీ కమిషనర్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్‌గేటు ఎదురుగా వివాదంలో ఉన్న స్థలంలో ఎటువంటి అనుమతులు (ప్లాన్) తీసుకోకుండా నిర్మిస్తున్న వారిపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు దృష్టిలో పడకుండా పగలు కాకుండా రాత్రుళ్లు మాత్రమే నిర్మాణం చేస్తూ ఇప్పటికే రెండు ఫ్లోర్ నిర్మాణం చేస్తున్నారని ఆరోపించారు. జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పందించి తక్షణమే అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని యల్లపు శ్రీకృష్ణ దేవరాయులు కోరారు.

ఉచిత వైద్య శిబిరం

అనకాపల్లి, న్యూస్‌లీడర్:

విశాఖపట్నంకు చెందిన ఇకాన్ కృషి హాస్పటల్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని జార్జిక్లబ్‌లో వంద మందికి ఉచిత షుగర్ (మధుమేహం), బీపి (రక్తపోటు) పరీక్షలు జరిగాయి. జార్జిక్లబ్ అధ్యక్షుడు కొణతాల మురళీకృష్ణ, కార్యదర్శి మళ్ల సూరిబాబు, సహాయ కార్యదర్శి అళ్ల రాంబాబు పర్యవేక్షణలో ఈ ఉచిత పరీక్షలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జార్జిక్లబ్ పాలకవర్గ సభ్యులు బీబీఆర్ నాయుడు, రాపేటి శ్రీనివాసరావు, ఎం. మహేశ్వరరావు, పటేల్, టెన్నిస్ క్రీడాకారులు, క్లబ్ మేనేజర్ సీతారాం పాల్గొన్నారు.

జగన్ పాదయాత్రకు సంఘీభావం



కుంచమాంబ దేవాలయం వద్ద వైసిపి నాయకులు

గాజువాక : న్యూస్‌లీడర్

రాష్ట్ర ప్రతిపక్షనేత, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తలపెట్టిన ప్రజాసంకల్ప పాదయాత్ర నేటితో వందరోజులు పూర్తికావస్తున్న సందర్భంగా గాజువాక వైసిపి సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో గాజువాకులో ఉన్న కుంచమాంబ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి వంద కొబ్బరికాయలు కొట్టి జగన్ పాదయాత్ర సజావుగా సాగాలని అమ్మవారిని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పరిపాలన నుండి ప్రజలను కాపాడేందుకు ప్రతిపక్షనేత, తమ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి గత మూడు నెలల క్రితం ప్రారంభించిన ప్రజా సంకల్పయాత్ర అన్ని ప్రాంతాల్లో ప్రజా మన్ననలు పొందటమే కాకుండా ప్రజా మద్దతు ఉందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసిపి అత్యధిక మెజార్టీ స్థానాలు గెలవడమే కాకుండా జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలను మభ్యపెడుతూ అవినీతి పరిపాలన అందిస్తున్నారని తెలిపారు. గత ఎన్నికల్లో తెదెపా ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ నెరవేరక పోగా రాష్ట్రానికి ఏదో నిర్వాకం చేసినట్లు ప్రచారాలు చేసుకొంటున్నారని దుయ్యబట్టారు. వివిధ వార్డులకు చెందిన అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిందని తెలిపారు. చంద్రబాబుకు రాష్ట్రంలోజరుగుతున్న అవినీతి కనిపించడం లేదా లేక ఆయనే అవినీతిని ప్రోత్సాహిస్తున్నారా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ఘనవిజయం సాధిస్తుందని, ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 56వ వార్డు అధ్యక్షులు పూర్ణానందశర్మ (పూర్ణ), ఉరుకూటి అప్పారావు, పల్లా చినతల్లి పాల్గొన్నారు.

ఎస్‌వీడీలో.. రాష్ట్రానికి ప్రత్యేక హోదా హక్కును సాధించుకోవాలి. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం దక్కేలా చూడాలి. ప్రతి పేద బిడ్డా గొప్పగా చదవి పెద్దవాడిగా ఎదగాలి. రైతన్నకు వ్యవసాయం పండుగ కావాలి, బడుగు బలహీన వర్గాల్లో బరోసా కల్పించాలి. నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలచిపోవాలి. ఇదే నా కసి' అంటూ ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసు కునేందుకు దృఢమైన సంకల్పంతో ప్రతిపక్షనేత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్రలో మరో మైలురాయి సమోదైందని వైసీపీ నగర ప్రధాన కార్యదర్శి ఎల్లపు వెంకటేశ్వరావు అన్నారు.

67వార్డులో వైసీపీ సంబరాలు..

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర వంద రోజులు పూర్తి చేసుకొన్న సంధర్భంగా బుధవారం పశ్చిమ నియోజక వర్గంలో 67వార్డు అధ్యక్షుడు చుక్క ప్రసాద్ రెడ్డి సారధ్యంలో కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలతో ఓ ఫంక్షన్ హాల్‌లో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి ఎల్లపు వెంకటేశ్వరావు, దొడ్డి సతీష్ గరికిన గౌరి, మహిళలు పాల్గొన్నారు.

సేవ చేయడమే నిజమైన దైవత్వం: డాక్టర్ స్వాతి

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్:

ఎదుట వ్యక్తికి సేవ చేయడంలో నిజమైన దైవత్వామని అలాంటి మంచి ఆలోచనలతో ఉన్నప్పుడు మన ఆరోగ్యం, సమాజం బాగుంటుందని డాక్టర్ స్వాతి అన్నారు. మండలంలోని గొలగాం, గోపాలపురం పంచాయతీల్లో దాడి వీరునాయుడు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్- 2 విద్యార్థులు ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎటువంటి రోగాలు దరి చేరవన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కోరుబిల్లి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ నేటి భావి భారతదేశానికి గర్వకారణంగా ఉండాలన్నారు. సమాజ సేవలో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మెడికల్ క్యాంప్‌లో సుమారు 400 మంది మహిళలు, వృద్ధులు, పిల్లలు పాల్గొని వైద్యపరీక్షలు నిర్వహించుకున్నారని తెలిపారు. వారం రోజులు పాటు నిర్వహించిన కార్యక్రమాల్లో స్వచ్ఛభారత్‌పై అవగాహనే కాకుండా విద్యార్థులకు, గృహిణులకు వాటిపై అవగాహన కల్పించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గొర్లి సూరిబాబు, చీకటి రాంబాబు, పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు గ్రేస్పాల్, ప్రోగ్రాం ఆఫీసర్లు డివిఎస్ శ్రీధరరావు, ఎస్. నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్‌లో

భాష్యం విద్యార్థుల ప్రతిభ



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ :

ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ (ఐఎంఓ) 2017 -18 లెవల్ వన్ ఎక్సమ్ నందు భాష్యం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో చదువుతున్న బి.శరత్ (8వతరగతి), ఎం డి షాహిద్ అజిద్ (7వ తరగతి), చక్కటి ప్రతిభను కనపరిచి గోల్డ్ మెడల్‌ను సాధించారు. ఇతర విద్యార్థులు సిల్వర్ మెడల్ రౌజెల్‌లో సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ రెగ్యులర్ అకాడమిక్స్‌లో మాత్రమే కాక వివిధ కాంపిటేషన్ పరీక్షలలో విద్యతో పాటు ఉత్తమ అభిరుచి మేరకు ఇతర కళలలోను అభ్యాసం చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తేవాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరిపాలనాదక్షుడు చంద్రబాబు

కేక్ కట్ చేసిన జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే పంచకర్ల



సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజకీయ అరంగ్రేటం చేసి 40 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఎలమంచిలి పట్టణంలో జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవాని, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ దూళి రంగనాయకులు కేక్ కట్ చేసి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ లాలం భవాని మాట్లాడుతూ చంద్రబాబునాయుడు యువకునిగా ఉంటూనే శాసనసభకు ఎన్నికై అతి తక్కువ సమయంలో ముఖ్యమంత్రి అయి అందరి మన్ననలను పొంది మచ్చలేని మహానాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ మంచి అడ్మినిస్ట్రేషన్ గల ముఖ్యమంత్రిగా దేశంలోనే టాప్-1లో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి ఎంపీపీ కె. పద్మావతి విజయబాబు, వైస్ ఎంపీపీ గొన్నాబత్తుల నాగేశ్వరరావు, రాంబిల్లి ఎంపీపీ అనితకృష్ణ, అచ్యుతాపురం ఎంపీపీ రాజాన రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు కె. చిరంజీవి దిన్‌బాబు, పిట్టా శ్రీను, కౌన్సిలర్‌లు చంద్రరావు, సత్తిబాబు పాల్గొన్నారు.

'కాంట్రాక్టు కార్మికులపై వేదింపులు తగదు'



మల్కాపురం, న్యూస్‌లీడర్:

పారిశ్రామిక ప్రాంతంలో గల శ్రీహరిపురం కోరమండల్ కంపెనీ వద్ద కోరమండల్ కాంట్రాక్టు కార్మికుల గేట్‌మీట్ జరిగింది. మీటింగ్‌లో సంఘం ప్రధాన కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ కోరమండల్ యాజమాన్యం, కాంట్రాక్టులు, సూపర్‌వైజర్లు కలిసి కాంట్రాక్టు కార్మికులను వేదింపులకు గురిచేస్తున్నారన్నారు. యూనియన్లు వద్దని బెదిరిస్తున్నారన్నారు. కార్మికుల మీద వేదింపులు తగదని యాజమాన్యాన్ని హెచ్చరించారు. తక్షణమే వేతన ఒప్పందాలు చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు చేయుటానికి సిద్ధంగా ఉన్నామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ గూడాల రాంబాబు, సత్తిబాబు, శేఖర్, శంకర్, మహాలక్ష్మి, రమేష్ పాల్గొన్నారు.

జయేంద్ర సరస్వతి స్వామి మృతికి సంతాపం




విశాఖపట్నం, న్యూస్‌లీడర్:

కంచి కామకోటి పీఠం ఆస్థాన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ జయేంద్ర సరస్వతి స్వామి వారి మృతికి శ్రీ గీతా ప్రచార సమితి కమిటీ తరఫున మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. సనాతన ఆర్ష ధర్మాన్ని భారతదేశం నలుమూలలా వ్యాపింపచేయడం కోసం తన జీవితాన్ని ధారపోసిన మహా స్వామి జయేంద్ర సరస్వతిగారు కేవలం ఆర్ష ధర్మ వ్యాప్తికి కాకుండా సంఘ సమున్నతి కోసం ఎన్నో విద్యాలయాలను పోషించారు. సంఘంలో అన్ని వర్గాలని ఆదరించి దైవభక్తిని పెంచడం కోసం కూడా ఎంతో ఆసక్తి ప్రదర్శించారు. ఉత్తమ మానవతా ధర్మాన్ని ప్రజలలో వ్యాపింపచేయడానికి వారు గావించిన కృషి అనితరసాధ్యమైనది. ఆ కంచి మఠానికి అను బంధించి ఎన్నో పట్టణాలలో పీఠాలను నెలకొల్పి ధర్మ ప్రచార కేంద్రాలుగా తీర్చిదిద్దారు. అట్టివారు భౌతిక దేహాన్ని విడిచిపెట్టడం మిక్కిలి బాధాకరం. బ్రహ్మీభూతులకు శరీరం ఒక సాధనం మాత్రమే. వారి అకాల మృతికి చింతిస్తూ శ్రీ శారదా పీఠం వ్యవస్థాపకులు వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ గీతా ప్రచార సమితి గౌరవాధ్యక్షులు వై.కృష్ణమూర్తి, అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్, శ్రీ గీతా ప్రచార సమితి ప్రధాన కార్యదర్శి పి.జగన్మోహనరావు, కార్యదర్శి ఎం.వనజా దేవిలు ఆ జగద్గురువుకి భక్తిపూర్వక శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం వ్యక్తం చేశారు.

గాజువాకలో.. కంచి కామాక్షి 69వ పీఠాదిపతి జయేంద్ర సరస్వతి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కాంచిపురంలో పరమపదించిన సంఘటనతో గాజువాకకు చెందిన ప్రముఖులు ఆయనకు సంతాపం తెలిపారు. స్థానిక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుతో పాటుగా స్థానిక మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట్రామయ్య, పెందుర్తి మాజీ శాసనసభ్యులు తిప్పల గురుమూర్తిరెడ్డి, గాజువాక వర్తక సంఘం అధ్యక్షులు తిప్పల చినఅప్పారావు, కెఎన్ఆర్ ఫౌండేషన్ అధినేత డా॥ కరణంరెడ్డి నర్సింగరావు, తిప్పల నాగిరెడ్డి, ఎస్టీబీఎల్ అధినేత బాలజీ, ఊరుకూటి అప్పల నాయుడు, తెదెపానాయకులు కోన తాతారావు, సర్వసిద్ధి అనంతలక్ష్మి, బాటా శ్రీనివాసరావు, వైసిపి నాయకులు జి పూర్ణానందశర్మ(పూర్ణ), గోసాల అప్పారావు, బిజెపి నాయకురాలు జంపన శ్రీదేవి, శ్రీవిద్య పాఠశాల, నందు ఐటిఐ డైరెక్టర్ చేకూరి వెంకటరామరాజు తదితరులు మాట్లాడుతూ కంచి కామాక్షి పీఠానికి 69వ పీఠాధిపతిగా జయేంద్ర సరస్వతి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఆయన అసలు పేరు సుబ్రహ్మణ్య అయ్యర్ అని తెలిపారు. ఆధ్యాత్మికతతో పాటుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ఆయనకు ఆయనే సాటి అని తెలిపారు. హిందూ ధర్మన్ని దేశంలో కాపాడాలనే లక్ష్యంతో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఘనతను ఆయన సొంతం చేసుకొన్నారని తెలిపారు. 1935 జూలై18న జన్మించిన ఆయన 69 ఏళ్ళ వరకూ పేవా కార్యక్రమాల ద్వారానే జీవితాన్ని గడిపారని తెలిపారు. ఆయనలోని నిశ్వార్ధం, ఆయనలో దైవత్వం మరువరానిదని తెలిపారు. ఆయన అకాల మరణం దేశానికి తీరని లోటుగా ఉంటుందని తెలిపారు. ఆయన ఆత్మకుశాంతి కలగాలన్నారు.


శారదాపీఠం ఆధ్వర్యంలో..

షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శారదాపీఠాధిపతులు స్వరూపనందేంద్ర సరస్వతి మహాస్వామివారు కంచికామకోటి పీఠాధిపతి జగద్గురువుల జయేంద్ర సరస్వతి మహాస్వామివారు మృతిచెందటం భారత జాతికి తీరని లోటన్నారు. వారికి ఆదిశంకరాచార్యులవారి అనుగ్రహం పరిపూర్ణంగా ఉండాలని ఆ శంకరులను ప్రార్థిస్తున్నామన్నారు.



రైతు రుణాలు వినియోగించుకోండి

ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు



మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:

ఎలమంచిలి మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు రాయితీ రుణ సౌకర్యాలు రైతులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఎలమంచిలి శాసనసభ్యులు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. ఎలమంచిలి పట్టణంలో నూతనంగా నిర్మించిన మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానిభాస్కర్, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, ఎమ్మెల్సీ పప్పల చలపతిరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ రైతుల పంటను నిల్వ చేసుకునేందుకు గొడౌన్ 40 లక్షలు ఖర్చు అవుతుందని దీనిని అసెంబ్లీలో ప్రస్తావన తెస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవాని మాట్లాడుతూ నేటి ప్రభుత్వం రైతులకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు, రాయితీపై యంత్ర పరికరాలు, రుణాలు ఇచ్చి రైతులను ఆదుకుంటుందన్నారు. ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ మార్కెట్ కమిటీని రైతులు వినియోగపరుచుకోవాలన్నారు. రాయితీలను, రుణాలను సకాలంలో తీసుకొని వ్యవసాయ పెట్టుబడులకు ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ ధూళి రంగనాయకులు అధ్యక్షత వహించగా అచ్యుతాపురం, రాంబిల్లి, ఎలమంచిలి మండలాలకు చెందిన ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందజేత



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్

స్థానిక జీవీఎంసీ 42 వార్డ్ నేతాజికాలనీ కి చెందిన ఎర్ర సింహాచలం (51) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడముతో బుధవారం ఆమె కుటుంబ సభ్యులకు రూ 5 వేల రూపాయలను బీమా సహాయమును బీమా మిత్ర సభ్యురాలు భవానీ అందచేశారు. మిగతా రూ.25 వేల మృతురాలి బంధువులకు వారి ఖాతాల్లో జమ చేస్తామని బీమా మిత్ర సభ్యురాలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీమా మిత్ర సభ్యులు సిబ్బంది, జన్మభూమి కమిటీ సభ్యులు మహీపతిరావు, శ్యామల స్థానికులు మహిళలు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ సమావేశం

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: పట్టణంలోని వివేకానంద ఛారిటబుల్ ట్రస్ట్ హాల్‌లో మంగళవారం వాకర్స్ క్లబ్ సమావేశం జరిగింది. క్లబ్ అధ్యక్షుడు యల్లపు సాంబశివరావు (శివ) అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో క్లబ్ తాలుకా ఆర్థిక లావాదేవీలు, విధి విధానాలు గురించి చర్చించారు. మార్చి 11న జరిగే లాంగ్‌వాక్ గురించి సభ్యులందరికీ వివరించారు. అనంతరం క్లబ్ ఎలక్టిడ్ గవర్నర్ డి.డి.నాయుడు మాట్లాడుతూ మార్చి నాలుగున విశాఖపట్నం మధురానగర్ వాకర్స్‌క్లబ్ హాల్‌లో జరగనున్న సమావేశానికి క్లబ్ సభ్యుల హాజరుకావాలన్నారు. అలాగే మార్చి 24న హైదరాబాద్‌లో జరిగే ఇంటర్నేషనల్ వాకర్స్‌క్లబ్ సమావేశానికి హాజరయ్యే వారి పేర్లు, వివరాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దొడ్డి రమేష్, కోశాధికారి కుండల రామకృష్ణ , ఉపాధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాసరావు, సల్లల దేముళ్ళు, డి.రామారావు, ఎం.కూర్మారావు, బోయిన నాగేశ్వరరావు, డి.వి.కృష్ణారావు, శరగడం నూకరాజు మాస్టారు, కొణతాల రమణ అప్పారావు, గొల్లపూడి చంద్రశేఖర్, టిఎస్ అప్పారావు, కొణతాల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
గురువారం 1-3-2018

మార్చి ఒకటిన ఉద్యోగ మేళా

విజయనగరం ,న్యూస్‌లీడర్ : జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సీడాప్ జాబ్స్ ద్వారా హైదరాబాద్‌లో నున్న గ్రాన్యుల్ ఫార్మా సంస్థలో ప్యాకింగ్ అసిస్టెంట్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వెలుగు డిఆర్‌డిఎ పథక సంచాలకులు కె.సుబ్బారావు తెలిపారు. అర్హత గల అభ్యర్థులు మార్చి 1న ఉదయం 10గంటలకు గుర్ల వెలుగు కార్యాలయంనకు హాజ రు కావాలన్నారు. 10వ తరగతి చదివి ఉండాలని, నెలకు రూ.8, 500లు జీతం ఇవ్వబడునని, పిఎఫ్, ఇఎస్ఐ, బోనస్ కింద రూ.1000 వంటి సౌకర్యాలు ఉంటాయన్నారు.

పోరాట యోధుడు చంద్రశేఖర్ ఆజాద్



చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సభ్యులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ అజాద్ వర్థంతి స్థానిక స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు మాట్లాడుతూ మన భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకు రావడంలో ఆయన బ్రిటీష్ వారితో ఆయన చేసిన పోరాటాలను గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకులు డీఎస్ .అగర్వాల్, సంస్థ సభ్యులు పి.అప్పలకొండ, డి.సత్తిబాబు, సీహెచ్ ముత్యాలరావుతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

అంకిత భావంతో పనిచేయాలి



సీసీ. ప్రసాద్‌ను సత్కరిస్తున్న కలెక్టర్ దంపతులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జిల్లా కలెక్టరేట్ బంగ్లాలో విధులు నిర్వహిస్తు పదవీ విరమణ చేసిన సీసీ. ప్రసాద్‌ను జిల్లా కలెక్టర్ ప్రవీణకుమార్ దంపతులు ఘనంగా సత్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ సీసీ. ప్రసాద్ నిరంతరం సహకారం అందించే సేవలు భవిష్యత్ ఉద్యోగులకు స్ఫూర్తిదాయకం కావాలని, అందరూ అంకితభావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ ప్రకాషరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారులు నృత్యాలు



నృత్యాలు చేస్తున్న చిన్నారులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :అరిలోవలో గల స్నేహాంజలి ఆర్ట్స్ అసోసియేషన్ 27సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి, జానపద, వెస్ట్రన్ డాన్సులు ఆహూతులను ఎంతగానో అలరించాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డీఆర్‌డీఏ పీడీ ఐ.శ్రీని వాస్, విశిష్ట అతిధిగా విజయ్ నిర్మాణ్ కంపెనీ అధినేత ఎస్.విజ య్‌కుమార్ పాల్గొని నృత్యాలు చేసిన చిన్నారులకు బహుమతులు, సర్టిఫికెట్లు అంద జేసారు.


సవాళ్లను, ఆటుపోట్లను దీటుగా ఎదుర్కోవాలి



శీతారాంను సత్కరిస్తున్న బంగార్రాజు, తదితరులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సవాళ్లను, ఆటుపోట్లను సమాజంలో దీటుగా ఎదర్కొన్న నాడే అటు వ్యక్తులు గాని, సంస్థ గాని సమాజం నుంచి ఆదరించినవారిగా పేరు ప్రఖ్యాతలు గడించ గలుగుతారని రాష్ట్ర ప్రభుత్వం యువజనల సర్వీసుల శాఖ ప్రత్యేక కమిషనర్, ఏపీ క్రీడా సంస్థ ఉపాధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.బంగార్రాజు అన్నారు. స్థానిక బీచ్ రోడ్డులో గల యూత్ హాస్టల్లో రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో అంతర్ జిల్లా యువసమ్మేళన జరిగింది ఈకార్యక్రమంలో ముఖ్యఅతిదిగా పాల్గొన్న ఆయన చేతుల మీదుగా బాల్యవివాహాలు, బాలల హక్కుల రక్షణకు నిత్యం కృషిచేస్తున్న సీఆర్‌పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొంటు శీతారాంను, పవర్ స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అబ్దుల్ రకీబ్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా యూత్ సర్వీసెస్ మేనేజర్ వైశ్రీనివాసరావు, కెవీఎస్ఎన్.మూర్తి, కర్నూలు, చిత్తూరు జిల్లాల యువత, ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఏయూలో క్రికెట్ పోటీలు ప్రారంభించిన వీసీ



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వీసీ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫ్యాకల్టీ క్రికెట్ పోటీలను ఏయూ వీసీ ఆచార్య జి. నాగేశ్వరరావు గోల్డెన్ జూబ్లీ క్రీడా మైదానంలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీలో ఈనెల 28 న జాతీయ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించామని, అలాగే ఫ్యాకల్టీకి కూడా క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించామన్నారు. ఎంతో ఉత్సాహంగా వారం రోజులు పాటు ఈ పోటీలు కొనసాగాయన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ వి. ఉమామహేశ్వరరావు, ఏయూ కాలేజ్ ఆఫ్‌సైన్స్ అండ్ టెక్నాలజి ప్రిన్సిపాల్ఆచార్య వినోధరావు, డీన్ ఎకడమిక్ ఆచార్య నిరంజన్, డైరెక్టర్ ఆఫ్‌అడ్మిసన్స్ ఆచార్య కె. రాజేంద్రప్రసాద్, ఏయూ వ్యాయామ విద్యావిభాగం డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పల్లవి,డాక్టర్ లక్ష్మణరావు, వ్యాయామ విద్యా క్రికెట్ కోచ్ డాక్టర్ జి.ఎస్. వర్మ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పేరిట తపాలాబిళ్ల విడుదల



స్టాంపు విడుదల చేస్తున్న దృశ్యం

విజయనగరం,న్యూస్‌లీడర్ : ముఖ్యమంత్రి చంద్రబాబు 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తిచేసుకున్న నేపథ్యంలో తెలుగుభాషను పరిరక్షించే దిశలో మరింతగా సహకరించాలని, అధికార భాషా సంఘం ద్వారా, తెలుగు అకాడమీల ద్వారా మరింత మాతృ భాష సేవ జరగాలని కోరుతూ ఎలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 105 అధ్వర్యంలో మైస్టాంప్ పేరిట తపాలాబిళ్లను ఆవిష్కరించడం జరిగింది. అశోక్ బంగ్లాలో జరిగిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి, విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత, కేంద్రపౌర విమానయాన శాఖా మంత్రి అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజులు స్టాంప్‌ను విడు దల చేసారు. ఈ సమావేశంలో క్లబ్ వైస్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బొద్దల నరసింగరావు, జిల్లా తెలుగు దేశ పార్టీ అధ్యక్షకార్యదర్శులు మహంతి చిన్నం నాయుడు, ఐవిపిరాజు, డాక్టర్ వి.ఎ స్. ప్రసాద్, తెలుగునాడు డెవలప్‌మెంట్ ఫోరమ్ అధ్యక్షురాలు కె.విమలారాణి పాల్గొన్నారు.

పత్రికల్లో వస్తున్న వార్తలను చదవండి

టీడీపీ శ్రేణులకు హితవు పలికిన ఎమ్మెల్యే కోళ్ల



సమావేశంలో మాట్లాడుతున్న కోళ్ళ లలితకుమారి

వేపాడ, న్యూస్‌లీడర్ : ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూ పత్రికల్లో వస్తున్న వార్తలను ప్రతి ఒక్కరూ చదవాలని స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి హితవు పలికారు. మండలంలోని కరకవలసలో జరిగిన దళిత తేజం - తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాదారు. ఇటీవల త్రాగునీటికి సంబంధించి, అక్రమలేఅవుట్లకు సంబంధించి పత్రికల్లో వచ్చిన వార్తలపై ఆమె ఆరా తీశారు. ఈమేరకు స్పష్టమైన స మాదారాన్ని అక్కడ ఉన్న శ్రేణులు ఇవ్వలేకపోవడంతో స్థానిక విలేకరులను అడిగి తెలుసుకున్నారు. మంల స్థాయిలో ఎంపిపి, ఇతర నేతలు ప్రతి సమస్యపైన దృష్టిపెట్టి పత్రికల్లో వస్తున్న అనుకూల ప్రతికూల వార్తలపై స్పందించాలన్నారు. ఏవైనా సమస్యలు వెలుగుచూసినపుడు తెలీదన్న సమాదానం చెప్పడం మంచి సాంప్రదాయం కాదన్నారు. ఇకపై పత్రికల్లో వస్తున్న వార్తా కథనాలపై దృష్టి సరించాలని, అవసరమైతే నా దృష్టికి కూడా తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో ఎంపిపి దాసరి లక్ష్మి, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకరమణ మండల మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, అధికార ప్రతినిధి నిరుజోగి బంగారునాయుడు, సిరికి సూర్యనారాయణ, ఎర్రాప్రగడ సూర్యం, కొప్పల అప్పారావు, ఏడువాక రామకృష్ణ, నిరుజోగి ముత్యాల నాయుడు పాల్గొన్నారు.

బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చొద్దు

గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో

మెంటాడ, న్యూస్‌లీడర్ :బోయ,వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చొద్దని ఐటిడిఎ పరిధిలో మెంటాడ మండలంలో గిరిజన గ్రామాలను చేర్చాలని, గిరిజ గ్రామాలకు మౌళిక సదుపాయాలు కల్పించాలని ఎపి గిరిజన సంఘం అధ్వర్యంలో మెంటాడ సంతతోటలో రాస్తారోకో చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంగం జిల్లా సహాయకార్యదర్శి రాకోటి రాములు మాట్లాడుతూ బోయివాల్మీకలను ఎస్టీ జాబితాలో చేర్చదానికి అసెంబ్లీలో తీర్మాణం చేసి రాష్ట్రపతికి అమోదం కోసం పంపడం అన్యాయమని గిరిజనులను మోసం చేయడానికి కుట్రపన్నారన్నారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనకకు తీసుకొనే వరకు పోరాదాలన్నారు. చంద్రన్నబాటుపేరుతో గిరిజన గ్రామాలకు రోడ్లు వేయలేదన్నారు.

స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడిచినా గిరిజన గ్రామాలకు ఐటిడిఎలో చేర్చకపోవడం దుర్మార్గమన్నారు. ఆగమేగాలుమీద బోయి వాల్మీకులను చేర్చేందుకు ఉన్న చొరవ ఐటిడిఎలో గిరిజన గ్రామాలు చేర్చేందుకు శ్రద్ధ పెట్టలేదన్నారు. గిరిజనులను మనుషులుగా చూడలేదన్నారు. గిరిజన సంఘం సహాయ కార్యదర్శి తామరపల్లి సోములు మాట్లాడుతూ తరతరాలుగా గిరిజనులను పాలకులు మోసం చేస్తున్నారన్నారు. విద్యా, వైద్యం తాగునీరందక ఏటా వందలమంది చనిపోతున్నారన్నారు. 108 లేక రోడ్డులు సరిగా లేక చనిపోతున్నారని అన్నారు. ఈ రాస్తారోకోలో సిగడం అంగరయ్య, ఈదిబిల్లి సన్యాసి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇకపై అన్ని స్కూళ్లలోనూ గ్యాస్‌తోనే వంటలు

మండల విద్యాశాఖాధికారి ఎం.నాగేశ్వరరావు

వేపాడ,న్యూస్‌లీడర్: : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇకపై గ్యాస్‌తోనే వంటలు చేస్తారని మండల విద్యాశాఖాధికారి మంథా నాగేశ్వరావు తెలిపారు. స్థానిక ఎంఆర్‌సి భవనంలో మండలంలోని 53 స్కూళ్లకు సంబంధించి ఉపాధ్యాయులకు గ్యాస్ సిలిండర్లు, రెగ్యులేటర్లు, పైపులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఇకపై కట్టెలతో వంట చేసే బాధల నుంచి విముక్తి కలిగినట్లేనన్నారు. అలాగే విద్యార్థులందరికీ రుచికరమైన ఆహారాన్ని సకాలంలో అందించే అవకాశం కలిగిందన్నారు. కట్టెలవంట వల్ల పొగమారి మధ్యాహ్నభోజన నిర్వాహకులకు కలిగే అనారోగ్యం బారిన పడకుండా ప్రభుత్వం తీసుకున్న చర్యల ప ట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందని ఎంఇఓ చెప్పారు. ఈ పంపిణీ కార్యక్రమంలో వేపాడ, సోంపురం ప్రాథమిక పాఠశాల టీచర్లు బి.తులసి, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్‌కు త్వరలో ఎన్నికలు



సమావేశంలో మాట్లాడుతున్న తనవీర్

విజయనగరం,న్యూస్‌లీడర్: యువజన కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేసి త్వరలో ఎన్నికలను నిర్వహిస్తామని యువజన కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం కోసం జిల్లాకు డిఆర్‌ఓగా (డిస్ట్రిక్ట్ రిటర్నింగ్ ఆఫీసర్) నియమి తులైన తనవీర్ ఎస్ఎం పేర్కొన్నారు. స్థానిక డిసిసి కార్యాలయంలో యువ జన నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ స మావేశంలో తనవీర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న యువజన కాంగ్రెస్ ఎన్నికలు, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గత నెల 5న ప్రారంభమైన సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 28న ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యడ్ల ఆదిరాజు, డోల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీధికుక్కల దాడిలో బాలుడి మృతి


బలిజపేట, న్యూస్‌లీడర్ : విజయనగరం జిల్లా బలిజిపేట మండలం అంపావల్లి గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. వీధికుక్కుల దాడిలో తొమ్మిదేళ్ల బాలుడు చనిపోయాడు. జస్వంత్ అనే బాలుదు స్కూలుకు వెళుతున్న సమయంలో దాదాపు 10 వీధికుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. జస్వంత్ తల, మెడ భాగంలో కుక్కలు తీవ్రంగా గాయపర్చాయి. స్థానికులు వెంటనే బాలుడిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. జస్వంత్ మృతితో తల్లిదండ్రులు కన్నీంటిపర్యంతమవుతున్నాడు. జస్వంత్ ఒక్కడే సంతానం కావడంతో తల్లిదండ్రులను ఓదార్చడం ఎవరితరం కావడం లేదు. మరోవైపు 4 నెలల వ్యవధిలో కుక్కల దాడిలో ఇద్దరు చనిపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కల బారి నుంచి తమను రక్షించాలని అధికారులను కోరుతున్నారు.

రెండు పూరిళ్లు దగ్ధం

మెంటాడ,న్యూస్‌లీడర్ మండలంలోని ఆగూరు గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో రెండు పూరిళ్లు దగ్ధం అయ్యాయి. సుమారుగా లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించి బాధిత కుటుంబీకులు అందించిన వివరాలిలా ఉన్నాయి. అందరూ నిద్రిస్తున్న సమయంలో గ్రామానికి చెందిన చొక్కాకు సత్యం ఇంటికి సమీపంలో మొదట మంటలు లేచాయి క్రమేపి విస్తరించడంతో ఆ ఇంటిని అనుకొని ఉన్న కోడూరు అప్పారావు ఇల్లు కూడా అంటుకుంది. రెండు ఇళ్లు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. ప్రమాదం జరిగిన స మయంలో అప్పారావు భార్య పైడమ్మ ఇంటిలో నిద్రపోయింది. తలుపు తట్టి లేపడంతో ఆమెను ప్రమాదం నుండి ప్రాణాలతో బయట పడగలిగింది. లేదంటే ఆమె సజీవ దహనమయ్యేదని గ్రామస్తులు తెలియజేశారు. ఈ అగ్ని ప్రమాదంలో బాధిత కుటుంబీకులకు చెందిన తిండిగింజలు, బట్టలు, వంటపాత్రలు, రేషన్‌కార్డులు, పట్టాదారు పాసుపుస్తకాలు తదితర వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. అగ్నిప్రమాదంలో పాసుపుస్తకాలు, రేషన్‌కార్డు కోల్పోయిన వీరికి త్వరలో వీటిని అందిస్తామని తహశీల్దార్ ఆర్.ఎర్రినాయుడు తెలిపారు.

గిరిజన విద్యను ప్రోత్సహించాలి

పార్వతీపురం ఐటిడిఎ జిల్లా ఉప విద్యాధికారి రమణారాయుడు



మాట్లాడుతున్న రమణారాయుడు

పాచిపెంట, న్యూస్‌లీడర్ : జిల్లాలో గల గిరిజన ఉప ప్రణాళిక మండలాల్లో అమలుకు శ్రీకారం జరుగుతున్న శిక్షభారత్ ఎడ్యుకేషన్ మీడియా, కార్యక్రమం ద్వారా గిరిజన ప్రాంతాల్లో విద్యావ్యాప్తి మరింతగా మెరుగుపర్చాలని పార్వతీపురం ఐటిడిఎ విద్యాశాఖాధికారి రమణారాయుడు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన సంస్థ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం మరియు నాయిల్లు, నాబడి కార్యక్రమంపై గిరిజన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపజిల్లా విద్యాశాఖాధికారి (గిరిజన విద్యా) రాయుడు పాల్గొని ప్రసంగిస్తూ తమ ఐటిడిఎ పరిధిలో విద్య కొరకు అనేక మౌళిక వసతులు కల్పించుట జరుగుతుందని తెలిపారు. కాని ప్రభుత్వ గిరిజన పాఠశాలల్లో ఒకటి నుండి మూడు వరకు విద్యను బోధించింది కూడా గిరిజన ఉపాధ్యాయులు అయినప్పటికీ ఆశా జనకంగా ఉండడం లేదని ఆయన తెలిపారు. గిరిజనుల్లో అధికంగా భయం, అభద్రత భావం ఉందని అందువల్ల ఇతర ప్రాంతాల్లో చదువుకి విముఖత వ్యక్తమవుతుందని తెలిపారు. గత సంవత్సరం ఒక బాలికను ట్రిబుల్ ఐటి కొరకు తాను స్వయంగా చేర్పించి వస్తే కొన్ని నెలలు తర్వాత తిరిగి వచ్చిందని అలాగే కోరుకొండ సైనిక పాఠశాల ప్రవేశం కల్పించగా ఒక విద్యార్థి ఉండలేకపోయాడని తెలిపారు. భయం విడిచి చదువుపట్ల శ్రద్ధ కలిగిన విధంగా శిక్షభారత్ ఎడ్యుకేషన్ మీడియా బృందం కృషి చేయాలని కోరారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



అన్నసమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన రాజకీయ జీవితం మొదలుపెట్టి 40ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హిడెన్ స్ప్రోట్స్ (మానసిక వికలాంగుల స్కూల్) లో కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ శాసనసభ్యుడిగా, మంత్రిగా, ప్రతిపక్ష నేతగా ,ముఖ్యమంత్రిగా ఉమ్మడి రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ఎన్నో సేవలందించారని అంతేకాక దేశ స్థాయి నేతగా కూడా ఎదిగారని అలాగే తన కుప్పం నియోజకవర్గాన్ని కూడా ఎంతో అభివృద్ధి చేశారు కొనియాడారు. ఈ కార్య క్రమంలో చోడే వెంకట పట్టాభి రామ్, బొట్టా వెంకట రమణ, బైరెడ్డి పోతన రెడ్డి, మల్ల అప్పలరాజు, బుడుమూరి గోవింద్, బోర ధనరెడ్డి, ప్రకాష్ బెన్జర్, గుడ్ల సత్యారెడ్డి, కాళ్ళ శంకర్, బుగత సత్యనారాయణ, గొలగనిపోలరావు, మొల్ల శంకర్, నెక్కంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు అనంతరం పిల్లలకు ఉచిత భోజన ఎమ్మెల్యే అందించారు.

కనకమహాలక్ష్మి అమ్మవారికి అష్టదళ పద్మారాధన



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కనకమహాలక్ష్మి అమ్మవారి అలయంలో 108 స్వర్ణపు ష్పాలతో అష్టదళ పద్మారాధన ఘనంగా నిర్వహించారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన దలచిన భక్తులు ముందుగా రూ.1,116లు చెల్లించాలని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎస్. మాధవి తెలిపారు. మరిన్ని వివరాలకు 0891-2711725 నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించవచ్చని ఆమె తెలిపారు

హెచ్‌ఆర్‌ఎం నిపుణుల అవసరం ఎంతో వుంది

ఏయూ,న్యూస్ లీడర్ అధునిక యుగంలో హెచ్‌ఆర్‌ఎం నిపుణుల అవసరం ఎంతో ఉందని ఆచార్య కె రామమోహనరావు అన్నారు.నేడు టీఎస్ఎల్ సభా మందిరంలో రెండు రోజులపాటు హెచ్‌ఆర్‌ఎం ప్రస్తుతం మానవ వనరుల విభాగంలో ఎదురయ్యే సవాళ్లు ఎదుర్కోవడం ఎలా అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ జనరల్ మేనేజ్‌మెంట్, బిజినెస్‌కు సంబంధించి ముఖ్య విధులు, పూర్తి సంస్థ, ఉద్యోగులను సునిశితంగా పరిశీలించే అవకాశం దక్కుతుందన్నారు.నేడు ప్రస్తుత పరిస్థితుల్లో యాజమాన్యం-ఉద్యోగుల మధ్య వారధిలా పని చేయడం కాస్త ఒత్తిడితో కూడుకునే వ్యవహారమన్నారు.అనంతరం ఆచార్య రవికుమార్ ఐ.ఐయమ్ బెంగళూర్ నుండి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కొన్ని సాధారణ కంపనీల రాబడి మరియు ఆర్థిక లావాదేవీల నమోదు మొదలైనవి వ్యాపార వ్యవస్థలను అమలుచేస్తున్న అన్ని సంస్థలచే దాదాపుగా దత్తతు చేసుకొబడ్డాయన్నారు. ఈ సదస్సుకు పలు పరిశోధకులు హాజరై తమ ప్రశంసా పత్రా లను సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆచార్య సుబ్బారావు, ఆచార్య నరసింహరావు,ఆచార్య కె రవి, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీమన్నార్ రాజగోపాలస్వామి కల్యాణం



కల్యాణమహోత్సవంలో పాల్గొన్న వేదపండితులు, సమితి ప్రతినిధులు

విజయనగరం : పట్టణంలోని కొత్తపేట అనాసపురపు వీధిలో వేంచేసియున్న శ్రీమన్నార్ రాజగోపాలస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. సన్నాహం, తిరుకళ్యాణం, నిత్యహోమం తదితర కార్యక్రమాలు జరిగాయి. శ్రీమన్నార్ రాజగోపాలస్వామి సేవా సమితి ఆధ్వ ర్యంలో కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. రాజగోపాలస్వామి సేవా సమితి కార్యదర్శి అవనాపు శివప్రసాద్, ప్రతినిధులు కంది మురళీనాయుడు, డాక్టర్ సతీష్ మాటూరు, రామలింగస్వామి, మూర్తి, ఆలయ ప్రధాన పురోహితుడు ఫణిహారం మణిబాబు పర్యవేక్షణలో ఋత్వికులు స్వామివారి కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, మంగళవారం తీర్థగోష్ఠి కార్యక్రమాలను సుదర్శన హోమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగవంశం వీధి, కాళ్ల నాయుడు మందిరం, అనాసపురపు వీధి, కొత్తపేట మండపం, బుచ్చన్న కోనేరు, పుచ్చల వీధి, హుకుంపేట తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

ఎంవీజీఆర్‌లో ఘనంగా క్రీడా దినోత్సవం



విజయనగరం : మహా రాజ ఇంజనీరింగ్ కళాశాలలో 21వ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడాదినోత్స వానికి అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారుడు వై. వేణుగోపాలరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి క్రీడలలో వున్న విలువల గురించి, శారీరక ధారుఢ్యత అవసరం గురించి చెప్పారు. . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెవిఎల్ రాజు విద్యార్థులనుద్దేశించి క్రీడలలో ఖ్యాతి పొందిన క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు.

చంద్రుడి మీదా 4జి నెట్‌వర్క్ సేవలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: భూమండలం అంతా వివిధ సెల్యులార్ నెట్‌వర్క్‌లతో నిండిపోగా ఇప్పుడు తాజాగా చంద్రుడి మీదకు కూడా 4జి సెల్యులార్ సేవలు విస్తరించనున్నాయి. చంద్రుడికి సంబంధించిన సమాచారాన్ని హై డెఫినిషన్ డేటా ద్వారా ఇక్కడకు చేరవేయడానికి వీలుగా 4జి సెల్యులార్ నెట్‌వర్క్‌ను వినియోగించేదుకు ప్రయత్నాలు జరుగుతున్నా యి. ఉపగ్రహాల ద్వారా అక్కడి సమాచారం భూమ్మీదకు చేరేలా వాటిలో 4జి నెట్‌వర్క్‌ను వినియోగిస్తారు. దీంతో చంద్రుడి మీద కూడా 4జి సేవలు అందుబాటులోకి వస్తాయి. జర్మనీ వొడాఫోన్, ప్రముఖ కార్ల తయారీ సంస్థ ఆడి, నోకియా సంస్థలు ఈ అంశంపై బెర్లిన్ కు చెందిన అంతరిక్ష శాస్త్రవేత్త లతో ఈ అంశంపై చర్చిస్తున్నారు. చంద్రుడి మీద ప్రయోగాల కోసం తొలి సారిగా ప్రయివేటు నిధులతో చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా 4జి సేవల వినియోగం జరగనుంది.

జీతాల పెంపులో భారత్ టాప్

9.4 శాతం మేర ఉద్యోగుల జీతాల పెంచిన ఇండియా

6.7 శాతంతో రెండో స్థానంలో చైనా

న్యూఢిల్లీ: జీతాల పెంపు పరంగా భారత్ అగ్రస్థానంలో నిలిచింది. 2018లో అపాక్ (ఆసియా పసిఫిక్) దేశాలన్నింటిలోనూ భారత్ అత్యధికంగా 9.4శాతం మేర ఉద్యోగుల జీతాలను పెంచిందని ఏఓఎన్ ఇండియా తాజాగా చేపట్టిన శాలరీ ఇంక్రీజ్ సర్వే వెల్లడించింది. భారత్ తర్వాత రెండో స్థానంలో చైనా నిలిచింది. ఈ కమ్యూనిస్టు దేశం జీతాలను 6.7 శాతం మేర పెంచింది. 20 పరిశ్రమలకు చెందిన దాదాపు 1000 కంపెనీలపై సర్వే చేపట్టారు. సర్వే డేటా ప్రకారం, భారత్‌లోని కంపెనీలు గతేడాది సగటున 9.3 శాతం మేర జీతాలను పెంచాయి. కానీ అంతకుముందు ఉద్యోగులకు ఇస్తున్న రెండంకెల పెంపుతో పోల్చితే ఇది తక్కువ కావడం గమనార్హం. గత ఆర్థిక సంవత్సరంలో మాదిరిగానే ఈ ఏడాదిలోనూ జీతాల పెంపు ఒరవడి ఇదే రీతిలో కొనసాగవచ్చని అంచనా. ఇందుకు కారణం...కంపెనీలు చెల్లింపుల బడ్జెట్‌ల రూపకల్పన విషయంలో ప్రదర్శిస్తున్న దూరదృష్టేనని ఏఓఎన్ ఇండియా భాగస్వాముల్లో ఒకరైన ఆనందోరూప్ ఘోస్ అభిప్రాయపడ్డారు. మరోవైపు కంపెనీ పరిమాణం, ఉప పరిశ్రమలోని వ్యాపార స్థితిగతులు, మేధో అవసరాల పరిస్థితి, పనితీరు లాంటి కారణాల వల్ల కంపెనీలు జీతాలు పెంచుతున్నట్లు తమ అధ్యయనంలో తేలిందని ఆయన చెప్పారు.

అన్ని రంగాలు, కంపెనీల వ్యాప్తంగా ఉద్యోగుల పనితీరుపై ఎక్కువగా దృష్టి సారిస్తుండటం ఏటా పెరుగుతూ వస్తోందని, అద్భుతమైన పనితీరు ప్రదర్శిస్తున్న ఉద్యోగులు సగటున 15.4 శాతం మేర పెంపును అందుకుంటున్నారని ఆయన చెప్పారు.



సగటు పనితీరు కలిగి ఉన్న ఉద్యోగికి ఇచ్చే పెంపుతో పోల్చితే ఇది 1.9 శాతం అధికంగా ఉంది. కాగా, భారత్‌లో ఉద్యోగుల జీతాల పెంపుల్లో కోతల రేటు అంతకుముందు దశాబ్దంలో ఉన్న 20 శాతం నుంచి గతేడాది 15.9 శాతానికి తగ్గింది.

అనాధల సేవకు 90 ఏళ్ళ ముదిమి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: స్వచ్ఛందంగా ఇతరులకు సహాయం చేసే గొప్ప మనసు కొందరికి మాత్రమే ఉంటుంది. ఇతరులకు సహాయపడాలని ఉన్నా కొంత వయసు వచ్చాక అది సాధ్యం కాకపోవచ్చు. అందుకే స్వచ్ఛంద సేవల్లో పాల్గొనే వారిలో ఎక్కువ మంది యువతీ యువకులే కనపడతారు. కాని కెన్యాలోని అనాథలకు స్వచ్ఛందంగా సేవలందించడానికి ఓ 93 ఏళ్ళ బామ్మగారు వెళ్ళారంటే నమ్మశక్యం కాదు. కాని ఇది నిజం. ఇటలీ లోని నొవెంటా వెసింటినాకు చెందిన నోనా ఇర్మా అనే ఓ వృద్ధురాలు చాలా ఏళ్ళ నుంచి కెన్యాలోని అనాథ పిల్లల సంరక్షణ కోసం విరాళాలు అందిస్తోంది. అంతటితో సంతృప్తి చెందక ఇప్పుడామె అనాథ పిల్లలకు స్వయంగా సేవలందించడానికి కెన్యా ప్రయాణమయ్యింది. ఇదేంటని అడిగితే విరాళాలు సరిపోవడం లేదని, అందుకే మరింత ఉపకారం చేయాలనే ఉద్దేశంతో బామ్మగారు అక్కడికి స్వయంగా వెళ్ళి సేవలందించాలని నిర్ణయించుకున్నారని ఆమె మనవరాలు చెబుతోంది.

40 మంది కాదు.. 18 మందే మృతి

శిశుగృహాల్లో మరణాలపై హైకోర్టుకు సర్కార్ నివేదిక

హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న శిశు గృహాల్లో 2017 జనవరి నుంచి ఈ ఏడాది జనవరి వరకు 18 మరణాలు చోటు చేసుకున్నాయని రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం హైకోర్టుకు నివేదించింది. వీరంతా చెత్తకుండీల్లో, మార్కెట్ల వద్ద దొరికిన శిశువులని, దొరికే సమయానికే వీరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, శక్తి వంచన లేకుండా డాక్టర్లు ప్రయత్నించినా వీరి ప్రాణాలను కాపాడలేకపోయారని తెలిపింది. ఇలా జరిగిన మరణాలే తప్ప, నిర్లక్ష్యం వల్ల, పౌష్టికాహార లోపం వల్ల శిశు గృహాల్లో ఏ ఒక్క శిశువూ మరణించలేదని వివరించింది. వీటిని పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు ఈ మొత్తం వ్యవహారంలో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ కొంగర విజయలక్ష్మిలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న శిశు గృహాల్లో పెద్ద ఎత్తున శిశు మరణాలు సంభవిస్తున్నాయని, శిశు విక్రయాలు కూడా జరుగుతున్నాయని, ఇందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసి విచారణ జరిపేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ బాలల హక్కుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పి.అచ్యుతరావు హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై మంగళవారం ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం మరోసారి విచారణ జరిపింది. శిశు గృహాల్లో 40 మంది శిశువులు చనిపోయింది వాస్తవమో కాదో తెలియచేయాలని ప్రభుత్వాన్ని గత విచారణ సమయంలో ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఓ నివేదికను ధర్మాసనం ముందు ఉంచింది.

మహారాష్ట్రలో మరో అగ్ని ప్రమాదం

ముంబయి : మహారాష్ట్రలోని భీమండిలోని నారాయణ కౌపౌండ్ లూమ్ కర్మాగారంలో బుధవారం తెల్లవారు జామున అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ విషయం తెలియగానే నాలుగు ఫైర్ ఇంజన్లతో పాటు ఒక వాటర్ ట్యాంకును ఘటనా ప్రాంతానికి తరలించారు. ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదని అధికారులు పేర్కొన్నారు. మంటలను అదుపు చేశామని తెలిపారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని తెలిపారు. పవర్‌లూమ్ మిషన్స్, వార్పింగ్ మిషన్స్, క్లాత్ థ్రెడ్ ఈ మంటల్లో బూడిదయ్యాయి. ఈ కర్మాగారానికి పొరుగున ఉన్న 50 మంది శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని ఎదుర్కొవడంతో వారిని సహాయ సిబ్బంది వేరొక ప్రాంతానికి తరలించారు. గత డిసెంబర్ నుండి ఇప్పటి వరకు సుమారు మహారాష్ట్రలో పలు చోట్ల 17 అగ్ని ప్రమాదాలు జరగటం గమనార్హం.

డిపాజిట్లపై వడ్డీరేటు పెంపు


ముంబై: ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచింది. రీటైల్ డిపాజిట్లపై 10 నుంచి 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీరేటును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బుధవారం వెబ్‌సైట్‌లో ఒక ప్రకటన జారీ చేసింది. తాజా పెంపు ప్రకారం 7 నుంచి 45 రోజుల డిపాజిట్లపై వడ్డీరేటు 5.25 శాతం నుంచి 5.75 శాతానికి పెంచింది. వార్షిక వడ్డీ రేటు 6.40శాతంగా పేర్కొంది. ఇప్పటివరకు ఇది 6.25శాతం. 2 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల మధ్య మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 6.50శాతం వడ్డీని అందించనుంది. ఇప్పటివరకూ ఇది 6శాతం. అలాగే కోటి రూపాయలకు పైన డిపాజిట్లపై కూడా ఈ పెంపు వర్తింప చేయనుంది. సీనియర్ పౌరుల డిపాజిట్లపై 7శాతం వడ్డీ. అంతకు ముందు 6.50 శాతం.



ఈ సవరించిన వడ్డీరేట్లు ఒత్త డిపాజిట్లకు , రెన్యూవల్ చేసుకునే డిపాజిట్లకు కూడా వర్తిస్తుందనిఎస్‌బీఐ తన నోటిఫికేషన్‌లో తెలిపింది. దీంతో రుణాలపై వడ్డీరేట్లను కూడా త్వరలోనే భారీగా పెంచనుందని నిపుణులు భావిస్తున్నారు. ఫిబ్రవరిలో రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) తన పాలసీ రేట్లను వరుసగా మూడవ సారి కూడా యథాతథంగా ఉంచిన సంగతి తెలిసిందే.

హోలీ పండుగ జరుపుకోము!

ముంబై : ప్రఖ్యాత నటి, బాలీవుడ్ తొలి ఫీమేల్ సూపర్‌స్టార్ శ్రీదేవి ఆకస్మిక మరణం పట్ల సర్వత్రా సంతాపం వ్యక్తమవుతోంది. ముంబైకి చేరుకున్న ఆమె పార్థీవ దేహానికి ప్రస్తుతం బాలీవుడ్‌తోపాటు, టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ సినీ ప్రముఖులు నివాళులర్పిస్తున్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు విలేపార్లే హిందూ స్మశానవాటికలో ఆమె భౌతికకాయనికి అంత్యక్రియలు జరగనున్నాయి. శ్రీదేవి మృతితో బాలీవుడ్, టాలీవుడ్‌లో విషాదం నెలకొంది. ముంబైలోనూ విషాదఛాయలు కనిపిస్తున్నాయి. శ్రీదేవి మృతికి సంతాపంగా ఈసారి హోలీ పండుగ జరుపుకోవద్దని ఆమె నివసిస్తున్న హౌసింగ్ సొసైటీ వాసులు నిర్ణయించారు. ముంబైలోని గ్రీన్ ఎకర్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో శ్రీదేవి కుటుంబం నివాసముంటున్న సంగతి తెలిసిందే. శ్రీదేవి ఆకస్మికంగా కన్నుమూసిన విషాద పరిస్థితుల నేపథ్యంలో వచ్చే నెల (మార్చి) 2న తలపెట్టిన హోలీ వేడుకలను రద్దు చేసుకున్నామని.. ఆ రోజున సంగీతవిభావరులు, రెయిన్ డ్యాన్స్, రంగులు చల్లుకోవడం, కమ్యూనిటీ భోజన కార్యక్రమాలుగానీ ఉండవని సొసైటీ ఒక ప్రకటనలో తెలిపింది.



శ్రీవారి సేవలో శ్రీలంక మాజీ అధ్యక్షుడు

తిరుమల: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని శ్రీలంక మాజీ అధ్యక్షుడు మహిందా రాజపక్సే దర్శించుకున్నారు. ఈ రోజు ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో అలయానికి చేరుకున్న ఆయనకు తితిదే అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వ చనం పలికి శేషవస్త్రంతో సత్కరించారు.

ట్రంప్ అల్లుడికి షాక్..!

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అల్లుడు జేర్డ్ కష్నర్‌కు గట్టి షాక్ తగిలింది. ఆయన టాప్ లెవల్ సెక్యూరిటీ క్లియరెన్స్‌లో విఫలమయ్యారు. అంటే అమెరికాకు చెందిన అత్యంత కీలకమైన రహస్య సమాచారాలను తెలుసుకునే అనుమతి ఉండదు. ట్రంప్ కుమార్తె ఇవాంక ట్రంప్ భర్త కుష్నర్. 37ఏళ్ల కుష్నర్ ట్రంప్ యంత్రాంగంలో కీలక వ్యక్తిగా పనిచేస్తున్నారు. ట్రంప్‌కు సలహాదారుగా వ్యవహరిస్తున్నారు. అయితే కుష్నర్ ఉన్నత స్థాయి సెక్యూరిటీ క్లియరెన్స్‌లో విఫలమవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఆయన 'టాప్ సీక్రెట్/సెన్సిటివ్ కంపార్ట్‌మెంటెడ్ ఇన్ఫర్మేషన్' తెలుసుకునే అవకాశం కోల్పోయారని సంబంధిత వర్గాలు చెప్తున్నాయి. కానీ వైట్‌హౌస్ గానీ, అధ్యక్షుడు ట్రంప్ గానీ దీనిపై స్పందించలేదు.



కుష్నర్ ఉన్నత స్థాయి భద్రతపరమైన క్లియరెన్స్‌లో విఫలమవ్వడం అందరికీ పలు అనుమానాలు కలిగిస్తోంది. వైట్‌హౌస్‌లో ఏం జరుగుతుందోనని అనుకుంటున్నారు. కుష్నర్ మధ్య ప్రాచ్యంలో శాంతి నెలకొల్పేందుకు చర్చలు జరుపుతున్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య రాజీ చేసేందకు ప్రయత్నిస్తున్న వారిలో కుష్మర్ ముఖ్యమైన వారు. అయితే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వైట్‌హౌస్ పర్యటనకు వచ్చిన కొద్ది రోజుల్లోనే కుష్నర్ విషయంలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం గమనార్హం. అయితే ఈ మార్పు వల్ల కుష్నర్ పదవిపై ఎలాంటి ప్రభావం పడదని అధికారులు చెప్పినట్లు తెలుస్తోంది. ట్రంప్ యంత్రాంగంలోని ప్రముఖ సహాయకుడు రాబ్ పోర్టర్ పూర్తి సెక్యూరిటీ క్లియరెన్స్ లేకుండానే కొన్ని నెలల పాటు పనిచేయడంతో వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జాన్ కెల్లీ క్లియరెన్స్ సిస్టమ్‌లో మార్పులు చేయాలని ఆదేశించారు. ఇటీవల దక్షిణ కొరియాకు వెళ్లిన ఇవాంక ఆ దేశ అధ్యక్షుడు మూన్ జే ఇన్‌తో ఉత్తర కొరియాపై తాజా ఆంక్షల గురించి మాట్లాడారట. దీంతో ఇవాంక ట్రంప్ సెక్యూరిటీ క్లియరెన్స్ కూడా ప్రశ్నార్థకంగానే ఉందని సమాచారం.

పవన్‌తో కలిసి ముందుకు నడుస్తాం

హైదరాబాద్: జనసేనతో జట్టు కట్టేందుకు సీపీఐ రెడీ అవుతోంది. తమ లాంటి ఆలోచనలే కలిగిన జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌తో కలిసి ముందుకు నడిచేందుకు తాము సిద్ధమని ప్రకటించింది. మంగళగిరిలో జరుగుతున్న గుంటూరు జిల్లా సీపీఐ 24వ మహాసభల ప్రతినిధుల సభకు హాజరైన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజా అజెండాతో ముందుకొచ్చే వారితోనే తమ పయనం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. పవన్ కూడా తమ ఆలోచనా విధానంలోనే నడుస్తున్నారని, ఆయనతో కలిసి ముందుకువెళ్లాలని యోచిస్తున్నట్టు చెప్పారు. కడపలో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభల అనంతరం ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. అయితే ఎవరితో కలిసి ముందుకువెళ్లాలన్న విషయంలో ఇప్పటి వరకైతే స్పష్టత లేదన్నారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ప్రధాని మోదీ పూచిక పుల్లలా చూస్తున్నారని విమర్శించారు.

వీరా ట్రావెల్స్ బస్సు బోల్తా..

ఒకరి మృతి.. .15 మందికి గాయాలు

విశాఖపట్నం: ట్రావెల్స్ బస్సులు బోల్తాపడుతూ ప్రయాణికులను బెంబేలెత్తిస్తున్నాయి. గతవారం విశాఖపట్టణంలోని ఎన్‌ఏడీ కొత్తరోడ్డు జంక్షన్ లో లారీని ఢీ కొట్టి బస్సు బోల్తాపడి 50 మంది గాయపడిన ఘటన మరువకముందే ఇప్పుడు మరో సంఘటన చోటుచేసుకుంది. హైదరాబాదు నుంచి బెంగళూరు వెళ్తున్న వీరా ట్రావెల్స్ బస్సు బోల్తాపడింది. కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం పొదొడ్డి గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ప్రైవేటు బస్సు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో ఆదిత్య అనే వ్యక్తి మృతిచెందగా 15 మంది గాయపడ్డారు. డ్రైవర్, క్లీనర్‌కు తీవ్రగాయాలయ్యాయి. కొందరి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. గాయపడ్డవారిని హుటాహుటీన స్థానికులు ఆసుపత్రికి తరలించారని సమాచారం. దీనిపై మరిన్ని వివరాలు అందాల్సి ఉంది.

లొంగిపోయిన బీజేపీ బహిష్కృత నేత

వాహనం ఢీకొట్టిన ఘటనలో 9మంది చిన్నారుల మృతి



పాట్నా: హిట్ అండ్ రన్ కేసులో నిందితుడు, తొమ్మిది మంది చిన్నారుల మృతికి కారకుడైన బీజేపీ బహిష్కృత నేత మనోజ్ బైతా పోలీసుల ఎదుట లొంగిపోయారు. నిందితుడు బైతాను తొలుత శ్రీక్రిష్ణ మెడికల్-హాస్పిటల్‌లో చేర్పించామని, మెరుగైన వైద్యం కోసం పాట్నా మెడికల్ కాలేజీ హాస్పిటల్‌కు తరలించినట్లు పోలీసులు బుధవారం వెల్లడించారు. బిహార్‌లోని ముజఫర్‌పూర్ శివార్లలో ఉన్న ఝుంజా గ్రామంలో గత శనివారం మధ్యాహ్నం 1:30 గంటలకు రోడ్డు దాటేందుకు 9 మంది విద్యార్థులు సిద్ధంగా ఉన్నారు. అదే సమయంలో తన ఎస్‌యూవీ కారులో అటుగా వెళ్తున్న బీజేపీ నేత మనోజ్ బైతా తన వాహనంతో విద్యార్థులను ఢీకొడుతూ వారిపైనుంచి దూసుకెళ్లాడు. మరో 20 మందిని వాహనంతో ఢీకొట్టారు. అనంతరం భయందోళనకు గురైన బైతా తన వాహనాన్ని అక్కడే వదిలి పరారైన విషయం తెలిసిందే. అయితే ఆ ప్రమాదంలో స్కూలు విద్యార్థులు 9 మంది అక్కడికక్కడే మృతిచెందగా, మరో 20 మంది గాయపడ్డారు. బిహార్‌లోని ముజఫర్‌పూర్ శివార్లలో ఉన్న ఝుంజా గ్రామంలో చోటుచేసుకుంది. అదే ప్రమాదంలో గాయ పడ్డ నిందితుడు బైతాను ముజఫర్‌పూర్‌కు తీసుకెళ్తే మృతిచెందిన విద్యార్థుల తల్లిదండ్రులు, గాయపడ్డవారి బంధువులు, సన్నిహితులు దాడిచేసే ప్రమాదం ఉందని చికిత్స కోసం పాట్నాకు తరలించినట్లు తెలిపారు. కాగా, మద్యం మత్తులో వాహనం నడిపి చిన్నారుల మృతికి కారణమైన ప్రమాదంపై బీజేపీ నేతపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో మనోజ్ బైతాను పార్టీ నుంచి ఆరేళ్లపాటు ఇదివరకే బహిష్కరించిన విషయం తెలిసిందే.

అన్నాడీఎంకే నేతలకు భారీ షాక్

చెన్నై: తమిళనాడులోని పెరుందురైలో గ్రానైట్ రాళ్ల దోపిడీకి పాల్పడిన కేసులో ఇద్దరు అన్నాడీఎంకే నేతలకు ఈరోడ్ కోర్టు రూ.8 కోట్ల జరిమానా విధించింది. ఈరోడ్ జిల్లా పెరుందురై తాలూకా పరిధిలో మట్టి, గ్రానైట్ రాళ్లను అక్రమంగా తరలించినట్లు పెరుంగుడి సహకార బ్యాంక్ అధ్యక్షుడు, అన్నాడీఎంకే నేత సేనాపతితో పాటు మరో నేత సుబ్రహ్మణ్యంలపై ఫిర్యాదులు వచ్చాయి. వీటిని విచారించిన కోర్టు రూ.కోటి 96 లక్షల 56 వేలు జరిమానా చెల్లించాలని గతంలో ఆదేశించింది. అయితే వీరిద్దరూ జరిమానా చెల్లించకుండా అప్పీల్ చేశారు. ఈ అప్పీల్‌ను అనుసరించి పెరుందురై భూముల్లో కోర్టు డిజిటల్ సర్వే చేయించింది. 78,405 యూనిట్ల మట్టిని నిబంధనలకు విరుద్ధంగా తరలించినట్లు తేలడంతో ఈరోడ్ కోర్టు న్యాయమూర్తి నర్మదాదేవి వారిద్దరికీ రూ.8 కోట్ల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

ఏపీకి మరో 5 నీట్ పరీక్ష కేంద్రాలు

తెలంగాణకు రెండు మంజూరు


దిల్లీ: ఈ ఏడాది నీట్‌ప్రవేశ పరీక్ష కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు 7 కొత్త కేంద్రాలను కేటాయించినట్లు కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి ప్రకాశ్ జావ్‌డేకర్ మంగళవారం ట్విట్టర్‌లో వెల్లడించారు. ఏపీకి కాకినాడ, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, విజయనగరం, తెలంగాణకు ఖమ్మం, రంగారెడ్డి కేంద్రాలను కొత్తగా మంజూరు చేసినట్లు వెల్లడించారు. 2018 నీట్ ఈ కొత్తకేంద్రాల్లోనూ నిర్వహించనున్నట్లు తెలిపారు.



ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో కానిస్టేబుళ్ల పాసింగ్ ఔట్ పరేడ్

హైదరాబాద్: నగరంలోని పేట్లబురుజు ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో కానిస్టేబుళ్ల పాసింగ్ ఔట్ పరేడ్ కార్యక్రమం నేడు జరిగింది. శిక్షణ పూర్తిచేసుకున్న మొత్తం 365 మంది ఏఆర్ కానిస్టేబుళ్లు పాసింగ్ ఔట్ పరేడ్‌లో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హోంశాఖ ముఖ్యకార్య దర్శి రాజీవ్ త్రివేది హాజరై కానిస్టేబుళ్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాసరావు, అదనపు సీపీ శివప్రసాద్ సైతం కార్యక్రమంలో పాల్గొన్నారు. పేట్లబురుజు ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో 288 మంది కానిస్టేబుళ్లు శిక్షణ పొందగా.. సంగారెడ్డి డీటీసీలో 67 మంది ఏఆర్ కానిస్టేబుళ్లు విజయవంతంగా శిక్షణను పూర్తిచేసుకున్నారు.

ఆదివాసీ మధు కేసు.. హైకోర్టు కీలక నిర్ణయం!



కొచ్చి: ఆహారం దొంగలించినందుకు ఆదివాసి యువకుడు మధును కొట్టిచంపిన ఘటనపై కేరళ హైకోర్టు స్పందించింది. ఈ ఘటనపై సమోటో విచారణ చేపట్టాలని నిర్ణయించింది. కేరళలోని అత్తపడిలో కేవలం బియ్యం దొంగలించినందుకు ఒక గుంపు ఎగబడి మధును దారుణంగా కొట్టిచంపిన సంగతి తెలిసిందే. మతిస్థిమితం లేని ఆదివాసీ వ్యక్తి అయిన అతన్ని కట్టేసి దారుణంగా కొట్టడమే కాదు.. ఆ సమయంలో అతనితో సెల్ఫీ, సెల్ఫీ వీడియోలు తీసుకున్నారు. ఈ దారుణం ఒక్క కేరళనే కాదు యావత్ దేశాన్ని కుదిపేసింది.

ఈ ఘటనపై జోక్యం చేసుకోవాలని కోరుతూ కేరళ రాష్ట్ర న్యాయ సేవల సంస్థ (కెల్సా) ఇన్‌చార్జ్‌గా ఉన్న జస్టిస్ కే సురేంద్రమోహన్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ రాశారు. 'మన సమాజానికి, రాష్ట్రానికి ఈ ఘటన సిగ్గుచేటు. వందశాతం అక్షరాస్యత ఉన్న రాష్ట్రంలో ఇలాంటి ఘటన జరగడం పట్ల మనం సిగ్గుతో తలదించుకోవాలి' అని లేఖలో సురేంద్రమోమన్ పేర్కొన్నారు. ఈ ఘటనలోని తీవ్రత దృష్ట్యా ప్రజాప్రయోజన వ్యాజ్యంగా భావించి.. ఈ కేసును సుమోటోగా విచారించాలని కేరళ హైకోర్టు చీఫ్ జస్టిస్ అంటోనీ డొమినిక్ నిర్ణయించారు.

'గిరిజన ప్రాంతాల్లో వివిధ ప్రభుత్వ సంస్థలు పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాయి. పేదరికం తగ్గించేందుకు ఇతర స్వచ్ఛంద సంస్థలు సైతం కృషి చేస్తున్నాయి. అయినా మధు ఆహారం దొంగలించే పరిస్థితులు ఏర్పడటం.. ప్రభుత్వ పథకాలు అంత సమర్థంగా అమలవ్వడం లేదని చాటుతున్నాయి.

ఆదివాసీలకు సంక్షేమ ఫలాలు అందేందుకు ఈ పథకాల్లో అవసరమైన మార్పులు చేయాల్సి ఉంది. ఇది సమాజానికి కళ్లు తెరిపించే ఘటన. సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను సమీక్షించి..సమగ్ర మార్పులు చేయాల్సిన అవసరముంది' అని ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ పేర్కొన్నారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్

విశాఖపట్నం

గురువారం 1-3-2018

ఇద్దరు హీరోయిన్లున్నా...
ఒక్క పాట ఉండదట



ఘాజీ సినిమాతో మంచి దర్శకుడిగా పేరుతెచ్చుకున్నాడు సంకల్ప్ రెడ్డి. ఇప్పుడు మరో డిఫరెంట్ సినిమా చేసేందుకు సిద్ధమయ్యాడు. ఇప్పటికే కథ వరుణ్కు నచ్చడం ఓకే చెప్పేయడం ఎప్పుడో జరిగిపోయింది. షూటింగ్ ప్రారంభిం చడమే మిగిలింది. ఇందులో వరుణ్ ఆస్ట్రోనాట్గా కనిపించ బోతున్నాడు. జీరోగ్రావిటీలో తేలియాడేట్టుగా నటించేందుకు... నెల రోజుల పాటూ శిక్షణ తీసుకోవడానికి సిద్ధమయ్యాడు. ఆ సినిమాలో ఇద్దరు హీరోయిన్లను కూడా పెట్టాలని నిర్ణయించుకున్నాడు సంకల్ప్ రెడ్డి. ఇద్దరు హీరోయిన్లున్నా వారితో డ్రీమ్ సాంగ్స్ లాంటివి ప్లాన్ చేయడం లేదు సంకల్ప్రెడ్డి. దానికి వరుణ్ తేజ్ కూడా ఒప్పుకున్నాడు. మధ్యలో ఇలాంటి పాటలు పెడితే... స్టోరీ ఫ్లో దెబ్బ తింటుందని అనుకుంటున్నాడు దర్శకుడు. కథ నచ్చడంతో ... మెగా హీరో.. నిర్మాతలు ఎలాంటి కొర్రీలు పెట్టడం లేదని తెలుస్తోంది. వరుణ్ తేజ్ ఇద్దరు హీరోయిన్ల మధ్యా ఉన్నా కానీ... పాటలు లేని సినిమా చేయబోతున్నాడు.

'మహిళలు మహారాణులు'
కాంటెస్ట్కు ఆహ్వానం

- ❖ మార్చి 6న మహిళ దినోత్సవ వేడుకలు
- ❖ ఆస్క్ ఈవెంట్స్ ప్రతినిధి ఆషా



విశాఖపట్నం, న్యూస్లీడర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆస్క్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో మార్చి 6వ తేదీన ఉదయం తొమ్మిది గంటల నుంచి ద్వారకానగర్ పౌరగ్రంథా లయంలో మహిళలకు ప్రత్యేక కార్య క్రమాలు ఏర్పాటు చేశారు. 'మహిళలు మహా రాణులు' కాంటెస్ట్ పేరిట గెలుచుకునే పోటీను నిర్వహిస్తున్నారు. 25 నుంచి 50 ఏళ్లు మధ్య వయస్సున్న మహిళలు పోటీలో పాల్గొన వచ్చు. మహిళలకు స్ఫూర్తి కలిగించే విధంగా ఈ పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ పోటీలు కొత్త ఉత్సాహాన్ని నింపుతాయన్నాని నిర్వాహకురాలు ఆషా పేర్కొన్నారు. ఆస్క్ ఈవెంట్స్ నేతృత్వంలోని మహిళలు ప్రతిష్ట మరింతగా పెంచేందుకు ఈ కాంటెస్ట్ను నిర్వహి స్తున్నట్టు తెలిపారు. శారీ తంబోలా, తదితర పోటీలతో పాటు ఎన్నో ఆశ్చర్య కరమైన బహు మతులతో పాటు కాంటె స్ట్లో పాల్గొనే ప్రతి ఒక్క రికి ప్రత్యేకమైన గిఫ్ట్ ఏర్పాటు చేశామన్నారు. మహిళలు వారి పూర్తి బయోడేటాను దరఖాస్తుతో పాటు skevents4848@ gmail.com ఈ మెయిల్కు పంపవలసిందిగా కోరారు. కాంటె స్ట్లో పాల్గొనే వారికి ఎంట్రీ ఉచితం, ఆసక్తి గల మహిళలు 9247114848 ఫోన్ నెంబర్కు సంప్రదించి పేర్లు రిజిస్ట్రేషన్ చేయించు కోవచ్చునని తెలిపారు.



నేల టికెట్ భామకి
ఏంకాలేదు బాబూ

ఇదిగో పులి అంటే అదిగో తోక అన్నట్లుగా ఉంటుంది మీడియా వ్యవహారం. కానీ సోషల్ మీడియా వచ్చాక.. ఇదిగో సిమ్ అంటే.. అదిగో ఇంటర్నెట్ కనెక్షన్ అంటున్నట్లు తయారైంది. ఇక్కడ కనెక్షన్ తప్పితే.. అవసరం(ఫోన్) గురించి పట్టించుకునే పని లేదు.

ఇప్పుడు ఓ యాక్సిడెంట్ వ్యవహారం ఇంతకు మించి ప్రచారం జరుగుతోంది. నేల టికెట్ అంటూ కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో రవితేజ హీరోగా ఓ సినిమా రూపొందుతోంది. ఓ యాక్సిడెంట్ అయిందంటూ.. ముందు రవితేజకు గాయాలు అన్నారు. కొంత హంగామా తర్వాత హీరో సేఫ్ అని చెప్పారు. కానీ అంతలోనే హీరోకి కాదు.. హీరోయిన్ కి గాయాలయ్యాయి.. ఆమె ముంబై వెళ్లిపోయింది.. షూటింగ్ వాయిదా పడిపోయిందని అంటున్నారు. ఇప్పుడు ఇది కూడా వాస్తవం కాదని తెలుస్తోంది. హీరోయిన్ మాళవికా శర్మకు ఏం కాలేదట. అసలు యాక్సిడెంట్ లాంటిది ఏదీ జరగలేదని.. హీరోయిన్ ముంబై వెళ్లి పోయిందనే ప్రచారం అవాస్తవం అని తేల్చేశారు.

మాళవికా శర్మ ఇవాళ కూడా ఎంచక్కా షూటింగ్ లో పాల్గొందట. మరి ఇంతకీ అసలు ఈ రూమర్ ఎలా వచ్చింది అంటే మాత్రం చెప్పడం అసాధ్యమైన విషయమే. ప్రస్తుతం ఈ నేల టికెట్ మూవీ.. హైద్రాబాద్ లో షూటింగ్ జరుపుకుంటోంది. ఫిదా ఫేమ్ శక్తి కాంత్ కార్తీక్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి నిర్మిస్తున్నారు.

పరీక్షా కాలం



పరీక్షకు వెళ్ళేముందు తనయునికి సూచన




ఎగ్జామ్ సెంటర్ చూపిస్తూ...



విద్యార్థుల కోసం తల్లిదండ్రుల ఎదురుచూపులు...



బుల్లయ్య కళాశాలలో పరీక్ష వ్రాసి వస్తున్న విద్యార్థులు



ఆశీలుమెట్ట జంక్షన్ ట్రాఫిక్ జామ్



సంపత్ వినాయక టెంపుల్ డౌన్

త్రివిక్రమ్ అండ్ నాని.. వాట్స్ అప్?

అజ్ఞాతవాసి ఫ్లాప్ తో త్రివిక్రమ్ అంటే భయపడే హీరోల సంఖ్య పెరిగిపోతుందను కున్నారు సినీజనాలు. అదేమీ జరగలేదు. సిని మాలన్నాక హిట్లు ఫ్లాపులు సహజమే అని తేలిగ్గా తీసుకున్నట్టు ఉన్నారు టాలీవుడ్ హీరోలు. అందుకే త్రివిక్రమ్ తో నటించేందుకు సిద్ధమైపోతున్నారు. త్వరలో జూనియర్ ఎన్టీఆర్ సినిమా సెట్స్ మీదకి వెళ్లబోతోంది. ఆ తరువాత త్రివిక్రమ్ నాని జట్టు కట్టబోతున్నట్టు తెలుస్తోంది. నాని ప్రస్తుతం కృష్ణార్జున యుద్ధంలో నటిస్తున్నాడు. ఆ సినిమాలో ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. మేర్లపాక గాంధీ ఈ సినిమా దర్శకుడు. ఆ తరువాత నాని త్రివిక్రమ్తో సినిమా చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వీరిద్దరూ కలిసి మంచి కుటుంబకథాచిత్రం తీయాలని భావిస్తున్నట్టు సమాచారం. అత్తారింటికి దారేది లాంటి మంచి కుటుంబచిత్రాన్ని అందించి త్రివిక్రమ్... అలాంటి మరో మంచి స్క్రిప్టును నానీ కోసం కూడా రెడీ చేయనున్నాడని సన్నిహితులు చెబుతున్నారు. ఇక నానీ గురించి చెప్పక్కర్లేదు ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ సినిమాలలో చించేసేలా నటించేస్తాడు. సో వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా అంటే క్రేజ్ దానంతట అదే వచ్చేస్తుంది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

కొళాయిలు ద్వారా నీటి సరఫరా నిలుపుదల

అనకాపల్లి, న్యూస్‌లీడర్:

పట్టణంలోని రెండు రోజుల పాటు కొళాయిల ద్వారా నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు వాటర్ వర్క్స్ ఏఈ కనకరాజు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నాయుళ్లవీధిలోని రోడ్డు విస్తరణలో భాగంగా మెయిన్ పైపులైన్ మార్చడానికి కొళాయిల్లో నీటిని సరఫరా చేయడం నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ అసౌకర్యానికి ప్రజలు సహకరించాలన్నారు. పట్టణంలో ఇతర ప్రాంతాలకు పట్టణ ప్రజల సౌకర్యార్థం ట్యాంకులతో నీటిని సరఫరా చేస్తామని అన్నారు.

తాగునీటి కష్టాలకు స్వస్తి

ముందుస్తు జాగ్రత్తలు చేపట్టిన అధికారులు



పైపులైన్ పనులు చేస్తున్న దృశ్యం

నాతవరం, న్యూస్‌లీడర్:

వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందు జాగ్రత్తలు చేపట్టారు. ఇప్పటికే పాడైన పథకాలను గుర్తించి మరమ్మత్తులు చేపడుతున్నారు. 16 గ్రామాల్లో తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించేందుకు మార్చి నాటికి పైలెట్ ప్రాజెక్టు అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తు చేపట్టారు. నాతవరం మండలంలో 27 పంచాయతీలు పరిధిలో మొత్తం 78 గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో జనాభా 67,468 మంది ఉన్నారు. మండలం మొత్తం మీద గ్రామాల్లో మంచినీటి పథకాలు 106, చేతిబోర్లు 430, గిరిజన గ్రామాల్లో సోలార్ పథకాలు 15 ఉన్నాయి. వీటితో పాటు ఏడు పంచాయతీల్లో సుజల స్రవంతి పథకాల ద్వారా మినరల్ వాటర్ అందిస్తున్నారు. మండలంలోని ప్రజలకు తాగునీటితో పాటు ఇతర అవసరాలకు రోజుకు సుమారు 25లక్షల లీటర్లు సరఫరా చేయాలి. నిబంధనల ప్రకారం ఒక్కొక్కరికి రోజుకు 55 లీటర్ల చొప్పున నీరు అవసరం కాగా ప్రస్తుతం 40 లీటర్లు మాత్రమే అందిస్తున్నారు. ఈ స్థాయిలో సరఫరా చేయాలంటే ఇప్పుడున్న పథకాలు, బోర్లు సరిపోవని అధికార వర్గాలు తెలిపాయి. మండలంలో 16 గ్రామాల్లో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం అధికారులు పైలెట్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. ఇందుకోసం ప్రపంచ బ్యాంకు రూ.12కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో చిక్కుడుపాలెం వద్ద తాండవ నదిలో ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. ఈ పథకం ద్వారా ఆయా గ్రామాల్లో ఇంటింటికి కుళాయిల ద్వారా నీరు అందిస్తామని గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పనులు తుది దశకు చేరుకున్నాయని వారు వివరించారు. ప్రస్తుతం మండలంలో తాగునీటి పథకాల బోర్లు సోలార్ పథకాల ద్వారా రోజుకు 20.28 లక్షల లీటర్లు మాత్రమే సరఫరా చేస్తున్నారు. దీంతో పాటు సుజల స్రవంతి పథకాల ద్వారా రోజుకు 8వేల లీటర్లు సరఫరా చేస్తున్నారు. రాజుపేట అగ్రహారం, ఏపిపురం పంచాయతీల్లో దీర్ఘకాలంగా వెంటాడుతున్న ఫ్లోరైడ్ సమస్యను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పరిష్కరించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని బోర్లు మరమ్మత్తులకు అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచారు. క్యాష్ కార్యక్రమాన్ని ఈ నెల 3న ప్రారంభించారు. ప్రత్యేక వాహనం ద్వారా మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తున్నారు. మార్చి నెలాఖరు వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని మండల అధికారులు తెలిపారు.

టైలర్ల కుటుంబాలను ఆదుకోండి

మాడుగుల, న్యూస్‌లీడర్:

ఆర్థికపరమైన ఇబ్బందులు పడుతున్న టైలర్ల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ మాడుగుల మండలంలో సుమారు 150 మంది టైలర్లు టైలర్స్ డే సందర్భంగా మోదకొండమ్మవారి సతకంపట్టు వద్ద శ్రీవెంకట మోదమాంబ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఒమ్మి నాగేశ్వరరావు, కార్యదర్శి రెడ్డి కొండబాబు, వైస్ ప్రెసిడెంట్ వి.రమణ, కోశాధికారి దాఖమరి చిన్నారావు, బత్తిన రామకృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లోకవరపు రామారావుకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్.డేవిడ్‌రాజుకు తమ సమస్యలను పరిష్కరించాలంటూ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రెడీమెడ్ దుస్తులు కారణంగా పనిపూర్తిగా తగ్గిపోయిందని, ఆర్థికపరమైన ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కళాకారుల మాదిరిగానే టైలర్లను గుర్తించి వృద్ధులైన వారికి పింఛను సదుపాయం కల్పించాలని వారు కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు టైలర్లకు వర్తింపజేయాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలు, సబ్సిడీపై రుణాలు అందించి



ర్యాలీ నిర్వహిస్తున్న టైలర్లు

టైలర్ల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాఖీ శ్రీను, ద్రాక్షారపు రామచంద్రరావు, సూరిశెట్టి లోకేష్, కొర్ని ప్రసాద్, దంగేటి అచ్చీలు, ఎస్‌కె బాబు, బోరా రాజు పాల్గొన్నారు.

1న చలో విజయవాడ

రోలుగుంట, న్యూస్‌లీడర్:

మధ్యాహ్న భోజన పథకం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 1వ తేదీన జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2010 నుంచి వర్కర్లకు రూ.1000 వేతనం ఇస్తున్నారని దాన్ని రూ.6వేలకు పెంచాలని, పిల్లలకు ఇచ్చే మెనూ చార్జీలు రూ.10 చేయాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. పతకాన్ని, ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలి, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. పథకం అమలుకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. హైస్కూల్‌లో పని చేస్తున్న వారికి వేతనం ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా, ఈఎస్‌ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు.

మాజీ మున్సిబ్ వెంకట అప్పారావు మృతి

మునగపాక, న్యూస్‌లీడర్:

మండలంలోని నాగులాపల్లి గ్రామం మాజీ మున్సిబ్ మళ్ల వెంకట అప్పారావు (82) బుధవారం ఉదయం మృతి చెందారు. వెంకట అప్పారావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ విశాఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం ఉదయం విశాఖపట్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు.

వెంకట అప్పారావు గతంలో సుదీర్ఘకాలంపాటు నాగులాపల్లి నుంచి మున్సిబ్‌గా వ్యవహరించారు. అనంతరం ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మున్సిబ్ పాలనలను రద్దు చేయడం జరిగింది. అనంతరం వెంకట అప్పారావుకి వీఆర్వోగా నియామకం కావడంతో వీఆర్వోగా కూడా కొంత కాలం తన సేవలు అందించారు. వెంకట అప్పారావుకు ఇద్దరు కుమారులు, కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు పలువురు వెంకట అప్పారావు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం మధ్యాహ్నం గ్రామంలో వెంకట అప్పారావు భౌతిక కాయానికి అంత్యక్రియలు నిర్వహించారు.

ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

రావికమతం, న్యూస్‌లీడర్:

ఇంటర్మీడియేట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. రావికమతం మండలంలో కొత్తకోట జూనియర్ కళాశాలల్లో బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. కొత్తకోట జెకెకాలేజ్, మరుపాక మోడల్ పాఠశాల విద్యార్థులు రోలుగుంట జూనియర్ కళాశాలకు చెందిన ప్రథమ, ద్వితీయ సంవత్సరంకు చెందిన 975 మంది పరీక్షలకు వచ్చినట్లు డీ.ఓ. కుసుమావతి తెలిపారు. అలాగే విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేశామని, అలాగే గదుల్లో వెలుతురు, బల్లలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని, దీని వల్ల ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా జరగకుండా చర్యలు చేపట్టామన్నారు. పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయంలోగా రావాలని విద్యార్థులకు తెలిపారు. మొదటి రోజు కాస్త ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను అనుమతించినప్పటికీ ఇకపై అలా వచ్చిన వారిని అనుమతించేది లేదని ఆమె తెలిపారు.



పరీక్ష రాసేందుకు ఇబ్బంది పడ్డ అంగవైకల్య విద్యార్థి

ఇంటర్మీడియేట్ పరీక్షల్లో కొత్తకోటకు చెందిన చేపూరి గణేష్ పరీక్ష రాసేందుకు తీవ్ర అవస్థలు పడ్డాడు. వికలాంగులకు వేరొక విద్యార్థితో పరీక్షలు రాసుకొనే వెసులుబాటు ఉన్నప్పటికీ గణేష్‌కు సహాయం చేస్తానన్న సహాయకుడు రాకపోవడంతో గణేష్ నేరుగా పరీక్షలు రాస్తున్నాడు. ఈ సమయంలో ఆ విద్యార్థి తీవ్ర అవస్థలు పడ్డాడు.



పరీక్షకు పరుగు తీస్తున్న విద్యార్థినులు

గరుడ వాహనంపై స్వామి ఊరేగింపు

నర్సీపట్నం, న్యూస్‌లీడర్:

వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాల నేపధ్యంలో మంగళవారం రాత్రి నర్సీపట్నంలో గరుడ వాహన సేవ కార్యక్రమం నిర్వహించారు. అందంగా అలంకరించిన గరుడ వాహనంపై వెంకటేశ్వరస్వామి పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ వ్యవస్థాపక కుటుంబీకుల సభ్యుడు తాటికొండ బ్రహ్మ లింగస్వామి, అర్చకుడు రేజేటి ఆదిశేష తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడు మృతిపై దర్యాప్తు వేగవంతం చేయాలి

నర్సీపట్నం, న్యూస్‌లీడర్:

అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కోటవురట్ల మండలం అక్కాపేట వైసిపి నాయకులు అవుగడ్డి శ్రీనివాసరావు కేసు విషయంలో దర్యాప్తు వేగవంతం చేసి వాస్తవాలు వెల్లడించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పెట్ల ఉమాశంకరగణేష్ నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మను కోరారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అన్ని కోణాల్లోనూ దర్యాప్తు జరుగుతుందన్నారు. కొద్ది రోజుల్లో వాస్తవాలు వెల్లడవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి లీగల్ అడ్వైజర్ బుల్లిదొర, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



సిఐతో మాట్లాడుతున్న వైసిపి కోఆర్డినేటర్ గణేష్

1న జరగబోయే ధర్నాకు తరలిరావాలి

రావికమతం, న్యూస్‌లీడర్:

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తునందుకు నిరసనగా మార్చి 1న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టే మహాధర్నాకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కంచిపాటి జగన్నాధరావు, డిసిఎంఎస్ చైర్మన్ ముక్కా మహాలక్ష్మినాయుడు, డిసిసిబి డైరెక్టర్ సత్యదేవ, గౌరవ అధ్యక్షుడు చిన్నంనాయుడు కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధినేత వైఎస్.జగన్మోహనరెడ్డి పిలుపు మేరకు చోడవరం నియోజకవర్గ సమన్వయకర్త ఆధ్వర్యంలో ఈ మహా కార్యక్రమం నిర్వహిస్తునందున మండలంలో అన్ని గ్రామాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.

దొంగలించిన సొమ్ము రికవరీ

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్:

పట్టణంలో గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన చోరీకి సంబంధం ఉన్న నిందితుడు కోటవురట్ల గ్రామానికి చెందిన కరక రాజబాబును అదుపులోకి తీసుకొని విచారణ చేయగా నిందితుడు పది సంవత్సరాలుగా దొంగతనాలు చేస్తున్నాడని ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం తెలిపిన వివరాలు ప్రకారం మద్దాల శివకుమార్ అనే వ్యక్తికి చెందిన నివాసంలో చోరీ జరిగిందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయడానికి దానిలో నిందితుడు చోరీ చేసిన బంగారు గొలుసు, బంగారు చెవ్వి దిద్దులు తూలం ముప్పావు, 15 తులాలు వెండి పట్టీలు, వెండి చెంబు, వెండి స్పూన్ చోరీ చేయగా వీటిలో నిందితుడు వద్ద తులంపావు గొలుసు మాత్రమే రికవరీ చేయడం జరిగిందని, మిగిలినవి తనకు అవసరమైన చోట సంతలో అమ్మకాలు చేయడం జరిగిందని నిందితుడు తెలిపాడు. నిందితుడు రాజబాబు ఇక్కడే కాకుండా కోటవురట్ల లో కూడా పలు చోరీలకు పాల్పడినట్లు అభియోగాలున్నాయని, వీటన్నింటిపై విచారణ జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. నిందితుడు దగ్గరు నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువును కోర్టుకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

పెంచిన చలానాలు, ఫెనాల్టీలు తగ్గించాలి

అనకాపల్లి, న్యూస్‌లీడర్:

పెంచిన చలానాలు, పెనాల్టీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి దాకారపు శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఈశ్వరరావు మాట్లాడుతూ సర్క్యులర్ మెమో నంబరు.81/ఆర్/2017 ద్వారా పెంచిన చలనాలు తగ్గించాలని, పిటినెస్ అపరాధ రుసుము 50 రూపాయలు వసూలు చేయడం ఆపాలని, ఎన్ని రోజులు ఆలస్యం అయిన కర్నాటక రాష్ట్రంలో వలే గరిష్టంగా వంద రూపాయలకు మించి వసూలు చేయరాదని, చదువుతో నిమిత్తం లేకుండా ఆటో డ్రైవర్లకు లైసెన్సులు ఇచ్చే సందర్భంలో కంప్యూటర్ పరీక్షల నుంచి మినహాయించాలని, వారికి అధికారులు మౌఖిక పరీక్ష నిర్వహించాలని, ఆటో డ్రైవర్స్‌కు లైసెన్స్ ఉండి బ్యాడ్జి లేదానే కారణంతో కేసులు పెట్టడం తక్షణమే ఆపాలని, ఆటో కార్మికుల పట్ల క్రింద స్థాయి అధికారులు వేధింపులు ఆపాలని, 6.60కి.మీ. పరిధిలోని తిరగడానికి పర్మిట్ ఉన్న ఆటోలను పట్టణంలోకి రానివ్వకుండా పోలీసు డిపార్ట్‌మెంట్ కేసులు రాయడాన్ని ఆపాలని, ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, సంవత్సరానికి రెండు జతలు యూనిఫాం ఇప్పించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవోకి యూనియన్ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో పి.పైడిరాజు, తాకాశీ రమణరావు, కోరుకొండ అబ్బాస్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని పరిశీలించిన అన్నంరెడ్డి అదీప్‌రాజ్

పరవాడ, న్యూస్‌లీడర్:

పరవాడ పోలీసుస్టేషన్ వెనుక భాగంలో వైఎస్సార్ సీపీ మండల కార్యాలయాన్ని మార్చి 2వ తేదీన వైఎస్సార్ సీపీ పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ప్రారంభిస్తారని సీఈసీ నాయకుడు పైల శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. నూతన పార్టీ కార్యాలయ భవనాన్ని అదీప్‌రాజ్ వైఎస్సార్ సీపీ నాయకులతో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని, అలాగే వారి గ్రామాలలో ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిరిపురపు అప్పలనాయుడు, ఆర్‌ఈసీఎస్ మాజీ చైర్మన్ చల్లా కనకారావు, పైలా హరీష్, పి.శేఖర్, చిన్నారావు, దేముడు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందన

రోలుగుంట, న్యూస్‌లీడర్: విశాఖలో ఇటీవల నిర్వహించిన జిల్లా, రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక పోటీలలో ప్రదర్శించిన నమూనా జాతీయ స్థాయికి ఎంపికైన సత్యనారాయణస్వామిలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.నర్సింహారావు అభినందించారు. తమ పాఠశాల నుంచి జాతీయ స్థాయి వైజ్ఞానిక పోటీలకు ఎంపికవడం ఆనందదాయకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు సత్యదేవ్ సహకారంతో విద్యార్థి రూపొందించిన తక్కువ ఖర్చుతో ఇంటికి చల్లదనం అనే నమూనాను జాతీయ స్థాయికి ఎంపికైంది.

అరకొర వసతుల నడుమ ఇంటర్ పరీక్షలు

చీడికాడ, న్యూస్‌లీడర్:

రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుంచి ప్రారంభమైన ఇంటర్ పరీక్షల్లో భాగంగా మండలంలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రంలో అరకొర వసతులు నడుమ మొదటి పరీక్షలు మొదలయ్యాయి. మండల కేంద్రంలో మంచాల సమీపంలో ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్షా కేంద్రంలో 611మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. అయితే మండల కేంద్రానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ కేంద్రానికి చోడవరం, ఉషోదయతో మరికొన్ని కళాశాలల విద్యార్థులు ఇక్కడ పరీక్షలకు హాజరయ్యారు. వీరికి బస్సు సౌకర్యం లేకపోవడం రావికమతం, బుచ్చెయ్యపేట, దేవరాపల్లి, కె.కోటపాడు, చోడవరం, మాడుగుల మండలాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు వ్యవప్రయాసలకు లోనై ఆటోలపై పరీక్షా కేంద్రాలకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రం మొదటి అంతస్తులో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వైద్య సిబ్బంది సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోలేదు. ప్రతీ పరీక్షా కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని సాక్షత్తు విద్యాశాఖ మంత్రి ప్రకటించినప్పటికీ ఈ పరీక్షా కేంద్రానికి సమయానికి బస్సు సౌకర్యం కల్పించలేదు. పరీక్షా కేంద్రానికి ఎనిమిది గంటలకు చేరే విధంగా రెండు బస్సులు నడపాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఆటోల్లో పరీక్షలకు హాజరైన విద్యార్థులు

అల్లూరి విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ



భూమిపూజ చేసిన వీరభద్రరావు

కే.డి.పేట, న్యూస్‌లీడర్:

అల్లూరి సమాధులున్న ఈ ప్రాంతంలో ప్రభుత్వం నిర్మించిన ఏ కార్యాలయానికైనా అల్లూరి పేరును పెట్టాలని అల్లూరి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పడాల వీరభద్రరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. గొలుగొండ మండలం కృష్ణాదేవిపేట జూనియర్ కళాశాలలో అల్లూరి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి చరిత్ర బావితరానికి గుర్తుండేలా అల్లూరి నడయాడిన ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాలయాలకు అల్లూరి నామకరణం చేయాలని కోరారు. మార్చి 11న జూనియర్ కళాశాల వద్ద విగ్రహావిష్కరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్. రమేష్, తేదేపా నాయకుడు లగుడు రమేష్, యువజనసంఘం సభ్యులు వి. సుబ్రమణ్యం, పంచాద రమణ, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం: ఎమ్మెల్యే బండారు

పరవాడ, న్యూస్‌లీడర్:

మండలంలో గల తానాం, కన్నూరు గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి బుధవారం ప్రారంభించారు. తానాం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మైలన్ సీఎస్ఆర్ సంస్థ సహకారంతో డ్రైనింగ్ హాలు, ఆర్‌వో ప్లాంట్, 20లక్షల రూపాయలతో ప్రారంభించారు. మండల పరిషత్ పాఠశాలలో గల విద్యార్థులకు పార్మాజల్, సీఎస్ఆర్ సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు ఆట వస్తువులు అందించారు. దీంట్లో భాగంగా కన్నూరు గ్రామంలో పంచాయి కార్యాలయం నూతన భవనం 16లక్షల రూపాయలతో నిర్మించి బండారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫార్మాసిటీ కంపెనీల వల్ల పలు గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన కొనియాడారు. కన్నూరు గ్రామానికి ఈ నెల 23న 30లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు మంజూరు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ కోరగా మరో పదిలక్షల రూపాయలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పంచాయతీ కార్యాలయంలో మహిళల సౌకర్యార్థంగా భవనాలు నిర్మించారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, జెడ్పీటీసీ పైల జగన్నధరావు, ఆహార భద్రత మండలి సభ్యుడు సీఎస్ రాజు, జెర్రిపోతుల అప్పారావు, రౌతు శ్రీను, ఎంపీడీవో కరుణాకుమారి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు

చంద్రన్న బీమా అందజేత

గొలుగొండ, న్యూస్‌లీడర్:

పుత్తడిగైరంపేట పంచాయతీలో ముంత అప్పారావు(35) అనే వ్యక్తి మృతి చెందటంతో తన భార్య రమణమ్మ కుటుంబానికి చంద్రన్న బీమా ద్వారా వచ్చిన రూ.2లక్షలను జిల్లా తెలుగు యువత కార్యవర్గ సభ్యులు తుమ్మగుంట అప్పలనాయుడు అందించారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు రూపాల పెద్దినాయుడు, పత్తి సత్తిబాబు, తుమ్మగుంట పైడితల్లి, పుత్తడి చిన్నమ్మలు, వెలుగు సిపి పరహాలరావు, చంద్రన్న బీమా మిత్ర ఇతర సభ్యులు పాల్గొన్నారు.

1 నుంచి అంగన్వాడీ కేంద్రాలకు బయోమెట్రిక్ విధానం

మాడుగుల, న్యూస్‌లీడర్:

మార్చి ఒకటవ తేదీ నుంచి అంగన్వాడీ కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం బయో మెట్రిక్ విధానం ప్రవేశపెట్టిందని ఐసీడీఎస్ పీవో జి.అనంతలక్ష్మి బుధవారం ఉదయం తెలిపారు. ప్రతీ సెంటర్ సమీపంలోను ఉన్న పాఠశాలల వద్ద బయోమెట్రిక్ ద్వారా హాజరు వేసుకోవాలన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అంగన్వాడీ కేంద్రాలలోనే సిబ్బంది విధులు నిర్వహించేందుకే ఈ ఏర్పాట్లు ప్రభుత్వం చేసిందన్నారు. ప్రస్తుతం ఐదు అంగన్వాడీ భవనాలు పూర్తయ్యాయని, ప్రస్తుతం ఎనిమిది అంగన్వాడీ భవనాలు నిర్మాణం జరుగుతున్నాయన్నారు. అంగన్వాడీ కార్యకర్తల కృషి ఫలితంగానే అంగన్వాడీ కేంద్రాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మాడుగుల అంగన్వాడీ సెంటర్ - 7లో అంగన్వాడీ కార్యకర్తల కృషి ఫలితంగా చిన్నారులకు కుర్చీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంగన్వాడీ సెంటర్ - 2లో అంగన్వాడీ కార్యకర్త సరోజిని విద్యార్థులకు ఏకరూపు దుస్తులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా చేయడం వలన చిన్నారుల తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆమె అన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

పైలా ప్రసాదరావు

మాడుగుల, న్యూస్‌లీడర్:

మాడుగుల మండలంలో వీరనారాయణం జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం ఉదయం జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.సుజాత, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీ జన్మభూమి సమన్వయకర్త, పైలా ఫౌండేషన్ అధినేత పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. అనంతరం సర్ సీవీ రామన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్సు ఎగ్జిబిషన్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రసాదరావు ప్రారంభించారు. నాలుగు గదులలో ఏర్పాటు చేసిన సైన్సు ప్రయోగాలను పరిశీలించి వారిని అభినందించారు. అనంతరం సైన్సు ముగ్గుల పోటీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ఇలాంటి అద్భుతమైన ప్రయోగాలు చేయాలన్నారు. సైన్సు ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల తరపున బహుమతులను అందించారు. విద్యార్థులకు మరుగుదొడ్ల నిర్మాణానికి మేథ్స్ ల్యాబ్‌కు ప్రభుత్వ తరపున తొందర నిధులు మంజూరయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తూరుబిల్లి సత్యంబాబు, ఎంపీటీసీ పెంటకోట ముత్యాలనాయుడు, స్కూలు కమిటీ ఛైర్మన్ దాసరి జగ్గారావు, పెంటకోట అప్పారావు, అల్లి రాజుబాబుతో పాటు ఉపాధ్యాయులు పిళ్లా సూరి ప్రకాశరావు, వర్మ, సోమయాజులు, కేవీ కొండలరావు, వాలంకి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రసాదరావు

మొక్కలకు నీళ్లు వేయండి




రహదారికి ఇరువైపుల మొక్కలు

మాడుగుల, న్యూస్‌లీడర్:

మండలంలోని కేజేపురం గ్రామం నుంచి కేజేపురం జంక్షన్ బంగ్లా వరకు రహదారికి ఇరువైపుల వెలుగు అధికారులు మొక్కలు నాటారు. కాని నాటిన నుంచి మొక్కలకు నీరుపోసే నాథుడే కరువయ్యారు. లక్షలాది రూపాయలు ఖర్చుచేసి మొక్కలు నాటించిన అధికారులు మొక్క బ్రతికే వరకు ఒక మనిషిని ఏర్పాటు చేసి నీరుపోసి ఉంటే మొక్కలు బతికే అవకాశం ఉంది. లేదంటే ప్రతీ రోజు కేజేపురం గ్రామం నుంచి బంగ్లా వరకు వాకింగ్‌కు వెళ్లే యువకులు, పెద్దలు రెండు మొక్కలు దత్తత తీసుకొని వాటర్ బాటిళ్ల ద్వారా ఎండాకాలంలో ప్రతీ రోజు నీళ్లు పోస్తే మొక్కలు బతికి ఎదిగి ఆ ప్రాంతమంతా అహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుంది.

ఆయాతో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రం

చీడికాడ, న్యూస్‌లీడర్: చిన్నపిల్లలకు పౌష్టికాహారంతో పాటు ఆటపాటలు, విద్యాబోధన నేర్పించాల్సిన అంగన్వాడీ కేంద్రంలో మూడేళ్లగా ఆయాతో నడుస్తున్నా అధికారులు స్పందించకపోవడం చూస్తుంటే అంగన్వాడీ కేంద్రాల పనితీరు ఏవిధంగా ఊహించవచ్చు. మండలంలోని బి.సింగవరం అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్తగా పనిచేసిన జయలక్ష్మి మూడేళ్ల క్రితం పదవీ విరమణ చేసింది. అప్పటి నుంచి ఆ స్థానాన్ని భర్తీ చేయకపోవడంతో ఆయా వెంకటలక్ష్మి పిల్లలకు పౌష్టికాహారం తయారు చేసి పెడుతుంది. మూడేళ్లుగా అంగన్వాడీ కార్యకర్త లేకపోవడంతో సంబంధిత అధికారులు స్పందించకపోవడం చూస్తుంటే చిన్నపిల్లలు పట్ల శిశు సంక్షేమశాఖ అశ్రద్ధ చూపుతుందని అర్థమవుతుంది.



అంగన్వాడీ కార్యకర్తలేని కేంద్రం